Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 135 | గురువారం 23 అక్టోబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


**స్వామి వివేకానంద**

"మొదట మన లక్ష్యాన్ని అర్థం చేసికోవాలి. తర్వాత దాన్ని ఆచరణలో పెట్టే మార్గాలను అన్వేషించాలి."




IRS PUBLICATIONS

irspublications12@gmail.com





# పారిశ్రామిక బంధం బలోపేతమయ్యేలా!


- దుబాయ్‌లో భారత ఎంబసీ ప్రతినిధులతో సిఎం
- పలు సంస్థలతో పెట్టుబడులపై చర్చ

**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఇ)తో పారిశ్రామిక బంధం బలపడేలా సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దుబాయ్ లోని భారత రాయబార కార్యాలయ ప్రతినిధులను కోరారు. మూడురోజులపాటు దుబారు పర్యటనకు వెళ్లిన ఆయన తొలిరోజు ఇండియన్ కాన్సుల్ జనరల్ సతీష్‌కుమార్ శివన్, అబుదాబీలోని ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌తో సమావేశమైనారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారితో చర్చించారు. గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండిస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, అతిథ్యరంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేలా రాష్ట్రంలో వనరులు, అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వారికి వివరించారు. గూగుల్ సంస్థ విశాఖలో 15 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోందని చెప్పారు.

- మిగతా 2లో..

## అమరావతికి రూ.100కోట్ల విరాళం

దుబాయ్‌లోని ప్రముఖ రియాల్టీ సంస్థ శోభా గ్రూపు అమరావతిలో ప్రపంచస్థాయి గ్రంథాలయ నిర్మాణానికి రూ.100కోట్ల విరాళం ప్రకటించింది. దీనికి స్పందించిన చంద్రబాబు నాయుడు అమరావతి నిర్మాణం లో శోభా గ్రూపు భాగస్వామి కావాలని కోరారు. ఎపికి వచ్చి రాజధాని నిర్మాణాన్ని పరిశీలించాలని కోరారు. మూడేళ్లలో రాజధానిలో అన్ని సదుపాయాలూ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. విశాఖలో గూగుల్ ఏఐహబ్, అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తామని అన్నారు.





# ఢిల్లీలో ప్రమాదకరస్థాయిలోనే వాయు కాలుష్యం

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలోనే కొనసాగుతోంది. బుధవారం ఉదయం కూడా ఢిల్లీలో వాయు నాణ్యత 'చాలా పేలవమైన' కేటగిరీలో ఉన్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిపిసిబి) ప్రకారం.. ఢిల్లీలో వాయునాణ్యత సూచిక (ఎక్యూఐ) చాలా పేలవమైన కేటగిరీ 335గా ఉంది. బుధవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 21.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇది సాధారణం కంటే 3.4డిగ్రీల కంటే ఎక్కువ అని ఐఎండి పేర్కొంది. ఉదయం 8.30 గంటలకు తేమ 91శాతంగా ఉంది. ఉదయం వేళల్లో పొగమంచు కురుస్తోందని, గరిష్ట ఉష్ణోగ్రత 33డిగ్రీల వద్ద స్థిరపడే అవకాశం ఉందని తెలిపింది.

- మిగతా 2లో..



# దిగొచ్చిన పసిడి

- ఒక్క రోజులోనే రూ.10వేలు తగ్గిన బంగారం

**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** దేశంలో బంగారం ధర భారీగా దిగివచ్చింది. బుధవారం ఒక్కరోజే రూ.10 వేల మేర తగ్గింది. 24క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,24,800కు చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,14,483కు చేరుకుంది. కిలో వెండి ధర రూ.1,58,000కు చేరుకుంది. అయితే, దేశంలోని వివిధ నగరాల్లో ఈ తగ్గుదలలో మార్పులున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ప్రస్తుతం గోల్డ్ రేటు తగ్గడానికి కారణమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ స్పాట్ గోల్డ్ (31.10 గ్రాములు) ధర సోమవారం 4,190 డాలర్లు ఉండగా, మంగళవారం 4045 డాలర్లకు తగ్గింది. స్పాట్ వెండి ధర కూడా 3.9 డాలర్లు తగ్గి 47.84 డాలర్లకు దిగివచ్చింది. 2013 తరువాత ఒక్కరోజులోనే ఈ స్థాయిలో ధరలు తగ్గడం ఇప్పుడేనని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచే బంగారం ధర 60 శాతానికి పెరిగి

- మిగతా 2లో..



# రెండేళ్లలో ఉస్మానియా దావాఖానా నిర్మాణం

- పనుల వేగవంతానికి వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ
- వందేండ్ల అవసరాలకు తగినట్టు వసతుల కల్పన
- పనుల తీరుపై తరచూ క్షేత్ర స్థాయిలో తనిఖీ : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్-సూర్యవాస్తవం, అక్టోబర్ 22:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఉస్మానియా నూతన ఆస్పత్రి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆస్పత్రి నిర్మాణంపై హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఎం బుధవారం సమీక్ష నిర్వహించారు. నూతన ఆస్పత్రి అవసరాలకు తగినట్టు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలనీ,




దానికి సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

- మిగతా 2లో..

## నేడు రాష్ట్ర క్యాబినెట్

- బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం
- ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పునరుద్ధరణపై సమాలోచనలు



**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** రాష్ట్ర మంత్రి వర్గం గురువారం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపైనే ప్రధానంగా చర్చ జరగనుంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం న్యాయ నిపుణుల కమిటీ వేసింది. న్యాయ నిపుణుల నివేదిక ప్రభుత్వానికి చేరింది.

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి




# భారత్‌లో పెట్టుబడులకు ఏపీ గేట్ వే

- మంత్రి లోకేష్

**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** భారత్-ఆస్ట్రేలియా వాణిజ్యంలో ఏపీది కీలక పాత్ర అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత్‌లో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా ఉందన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న లోకేశ్.. బ్రిస్బేన్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారత్-ఆస్ట్రేలియా మధ్య స్నేహపూర్వక ద్వైపాక్షిక వాణిజ్యం కొనసాగుతోందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాలు అమలవుతున్నాయని చెప్పారు. గత 16 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు ఒప్పందం జరిగిందని వివరించారు. ఏపీలో పారిశ్రామికవేత్తల కోసం సులభతర పాలసీలు అమలుచేస్తున్నట్లు చెప్పారు ఆర్సెలార్ మిత్తల్ సంస్థ రూ.1.35 లక్షల కోట్లతో అనకాపల్లి సమీపంలో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ నిర్మించబోతోందని వివరించారు. ప్రస్తుతం భారత్‌లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గేట్ వేగా మారిందన్నారు.

- మిగతా 2లో..

## దిగొచ్చిన పసిడి

(మొదటి పేజీ తరువాయి)

గరిష్ట స్థాయికి చేరింది. త్వరలోనే ఔన్స్ బంగారం ధర ఏకంగా 5,000 డాలర్లకు పెరిగే అవకాశం ఉందని భావించారు. పెట్టుబడిదారులు లాభాల స్వీకరణతో ఒక్కసారిగా అమ్మకాలు పెరిగి, ధరలు 6 శాతం వరకు పడిపోయాయి. బుధవారం ఆసియా మార్కెట్లలో కూడా ఈ పతనం కొనసాగింది. ఒక దశలో బంగారం ఔన్సు ధర 4,000 డాలర్ల వరకు తగ్గింది. వెండి కూడా అదే దారిలో నష్టపోయింది. దీని ప్రభావం బంగారం ఉత్పత్తిదారుల షేర్లపై తీవ్రంగా కనిపించింది. ఆసియా మార్కెట్లు కూడా బలహీనంగా ప్రారంభమయ్యాయి. హాంకాంగ్, షాంఘై, సిడ్నీ, వెల్లింగ్టన్, తైపీ, మనీలా సూచీలు నష్టపోయాయి. బంగారం, వెండి వంటి వాటి ధరలు అంతర్జాతీయ మార్కెట్లకు అనుగుణంగానే ఉంటాయి.

## పారిశ్రామిక బంధం బలోపేతమయ్యేలా..

(మొదటి పేజీ తరువాయి)

1054 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ సముద్రతీర ప్రాంతంలో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, హార్బర్లను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. లాజిస్టిక్స్ రంగం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. యుఏఇ సావరిన్ ఫండ్స్ ద్వారా పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై వారితో చర్చించారు.. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో సిఐఐతో కలిసి భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతకు ముందు హైదరాబాద్ నుండి దుబాయ్ చేరుకున్న సిఎంకు ఘనస్వాగతం లభించింది.

## రెండేండ్లలో ఉస్మానియా నూతన ఆస్పత్రి నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్టు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఆస్పత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రతి పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ వేగంగా పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ఆస్పత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులను కోరారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిర్మాణాలపై నిరంతరాయంగా ఆ అధికారి పర్యవేక్షించేలా పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని ఆయన సూచించారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీలు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు వికాస్‌రాజ్, క్రిస్టియానా చొంగ్తూ, ఇలంబర్తి, ముషారప్ అలీ ఫరూఖీ, హరిచందన తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర క్యాబినెట్

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై చర్చించి బీసీ రిజర్వేషన్లపై తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. అలాగే ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధనను రద్దు చేసే ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పునరుద్ధరణ, తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల నిర్మాణం సహా పలు ప్రాజెక్టులపై మంత్రివర్గం చర్చించనుంది. అలాగే ఎస్ఆర్ఎస్‌పీ రెండో దశకు రామిరెడ్డి దామోదర్‌రెడ్డి పేరుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రైతు భరోసాపై క్యాబినెట్ చర్చించనుంది. వీటితో పాటు మరిన్ని అంశాలు మంత్రి వర్గ సమావేశంలో చర్చకు రానున్నట్టు సమాచారం.

**భారత్‌లో పెట్టుబడులకు ఏపీ గేట్ వే**

(మొదటి పేజీ తరువాయి)

నవంబర్‌లో 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025కి హాజరుకావాలని ఆస్ట్రేలియా పారిశ్రామికవేత్తలకు లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# అర్హులందరికీ అక్రిడేషన్లు ఇస్తాం..

**- సమాచార శాఖ సంచాలకులను కలిసిన ఏపీయూడబ్ల్యూజే నేతలు - హామీ ఇచ్చిన సంచాలకులు విశ్వనాథన్**



**సూర్యవాస్తవం, ప్రతినిధి, విజయవాడ, అక్టోబర్ 22:** రాష్ట్రంలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడేషన్లు ఇస్తామని సమాచార శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ హామీ ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం సమాచార శాఖ కమిషనర్ కేఎస్ విశ్వనాథ్ ను ప్రతినిధుల బృందం కలిసి జర్నలిస్టుల సమస్యలు, కొత్త అక్రిడేషన్ల అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ, ఉపాధ్యక్షులు చావా రవిల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం సమాచార శాఖ సంచాలకులకు వినతిపత్రం సమర్పించారు.

రాష్ట్రంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని, దీనికి ఇటీవల జారీ చేసిన జీవో ప్రకారం రాష్ట్ర, జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేసి, వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్న జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ, ప్రొఫెషనల్ ఎథిక్స్ కమిటీ, వెల్ఫేర్ ఫండ్ కమిటీ వంటి వివిధ జర్నలిస్ట్ ప్రొఫెషనల్ కమిటీలను తిరిగి ఏర్పాటు చేయాలని కోరారు. వాటిల్లో గతంలో మాదిరిగా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను, ఆయా కమిటీల్లో నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో స్థాపించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ పథకాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. పాత్రికేయులు, యాజమాన్యాల భాగస్వామ్యంతో పత్రికలకు మీడియా సంస్థలకు ప్రభుత్వం జారీ చేసే ప్రకటన బిల్లుల నుండి ఐదు శాతం మినహాయించి జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కు జమచేసి బలోపేతం చేయాలని కోరారు. ఇబ్బందుల్లో ఉన్న పాత్రికేయులను ఆదుకునేందుకు వ్యవస్థను గతంలో మాదిరిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ను పటిష్టం చేసి, అవసరమైన బడ్జెట్ లు కేటాయించాలని కోరారు .అకాడమీ నియమావళి ప్రకారం వివిధ కార్యకలాపాలు చేపట్టడానికి వీలుగా గవర్నింగ్ కౌన్సిల్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో నియమించాలని విన్నవించారు. వృత్తిలో ప్రతిభ కనబరిచిన పాత్రికేయులకు, ఫోటో జర్నలిస్టులను, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందిని, ప్రోత్సహించేందుకు వీలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసి.. ఈమధ్య నిలిపివేసిన రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టు పురస్కార ప్రధాన కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని కోరారు .అలాగే సుదీర్ఘకాలం వృత్తిలో సేవలు అందించిన సీనియర్ పాత్రికేయులను జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించే ఆన వాయితీని తిరిగి ప్రారంభించాలని కోరారు .పాత్రికే వృత్తిలో శిక్షణ నైపుణ్యం పెంపొందించుకోవడానికి వీలుగా ఉన్నత విద్యాభ్యాసానికి వృత్తి పరికరాలు కొనుగోలు చేసుకోవడానికి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయాలని సంచాలకులను విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డుల పథకాన్ని పటిష్టంగా అమలు చేయడానికి, పథకం అమలును పర్యవేక్షించడానికి వీలుగా సమాచార శాఖ ,ఆరోగ్యశ్రీ ట్రస్ట్, జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులతో ఒక త్రైపాక్షిక కమిటీని నియమించాలని సూచించారు. 2016లో ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేసి గత ప్రభుత్వం నిలిపివేసిన వర్కింగ్ జర్నలిస్ట్ ప్రమాద బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని కోరారు .వర్కింగ్ జర్నలిస్టులు, నాన్ జర్నలిస్ట్ కేటగిరీల సిబ్బందికి వేజ్ బోర్డు సిఫారసుల ప్రకారం వేతనాలు అమలు చేయడానికి వీలుగా కార్మిక శాఖ ద్వారా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. వేజ్ బోర్డు సిఫార్సులు పర్యవేక్షించడానికి చట్ట ప్రకారం గతంలో మాదిరిగా త్రైపాక్షిక కమిటీలను ఏర్పాటు చేయాలని సంచాలకులను కోరారు .విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపైన, మీడియా సంస్థలపైన దాడులు అరికట్టడానికి మహారాష్ట్ర తరహాలో మన రాష్ట్రంలో కూడా ఒక ప్రత్యేక చట్టాన్ని తేవాలని విన్నవించారు. కరోనాకాలంలో రద్దయిన జర్నలిస్టుల రైల్వే రాయితీ ప్రయాణ సదుపాయాన్ని పునరుద్ధరించదానికి కేంద్రంతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు .చిన్న, మధ్య తరహా పత్రికల మనుగడ కొనసాగటానికి వీలుగా ఆయా సంస్థలకు రొటేషన్ పద్ధతి పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రచార ప్రకటనలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు .దేశంలో పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా వయోభారంతో వృత్తి నుండి విరమించుకున్న వయోధిక పాత్రికేయులకు పింఛన్ సదుపాయాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అక్రిడేషన్ తో నిమిత్తం లేకుండా సీనియార్టీ ప్రాతిపదికన పనిచేస్తున్న పాత్రికేయులు అందరికీ అదే విధంగా ఇటీవల వృత్తి నుండి విరమణ చేసిన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ,అదే విధంగా కేటాయింపులు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనేతర పాత్రికేయులకు సమీప మైదాన ప్రాంతాల్లో స్థలాలు కేటాయించాలని అందుకని జారీ చేసిన ఇళ్ల స్థలాల జీవాలను సవరించాలని సమాచార శాఖ సంచాలకులకు విజ్ఞప్తి చేశారు.వీటిపై సమాచార శాఖ సంచాలకులు విశ్వనాథం సానుకూలంగా స్పందించారు వీటిపై తక్షణమే సమావేశాలు నిర్వహించి అందరికీ అనుగుణమైన నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ దాసరి నాగరాజు ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంబాబు స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఏడుకొండలు తదితర నాయకులు హాజరయ్యారు.

# తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి



**హైదరాబాద్-సూర్యవాస్తవం, అక్టోబర్ 22:** తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న దిగ్గజ సంస్థ 'ఒరికా' ప్రతినిధులను మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా బుధవారం మెల్‌బోర్న్‌లో పారిశ్రామిక పేలుడు పదార్థాల తయారీ, మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర రంగాల్లో అంతర్జాతీయ అగ్రగామిగా ఉన్న ఆ సంస్థ సీఈఓ, ఎండీ సంజీవ్ గాంధీ, ఇతర ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణలో 'ఒరికా' ప్రస్తుత కార్యకలాపాలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై ఈ సమావేశంలో చర్చించారు. 'ఇన్నోవేషన్, టెక్నాలజీ హబ్‌లను ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. జీసీసీలు, పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రం అత్యంత అనుకూలం. పారిశ్రామికాభి వృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎకో సిస్టమ్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం అందుబాటులో ఉంది' అని ఈ సందర్భంగా మంత్రి కంపెనీ ప్రతినిధులకు వివరించారు.

# ఆధునిక బానిసత్వం నుంచి విముక్తి

**- నిర్బంధాలు-ఆంక్షలకు స్వస్తి - సౌదీలో కఫాలా వ్యవస్థ రద్దు - లక్షలాది మంది విదేశీ కార్మికులకు ప్రయోజనం**



**రియాద్:** దశాబ్దాలుగా కొనసాగుతున్న కఫాలా వ్యవస్థను సౌదీ అరేబియా రద్దుచేసింది. దేశంలో నివసిస్తున్న లక్షలాది విదేశీ కార్మికుల జీవితాలు, హక్కులను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థను రద్దు చేస్తూ జూన్‌లో తీసుకున్న చారిత్రక నిర్ణయంతో సంక్షేమ, కార్మిక హక్కులు మెరుగుపడుతున్నాయి. వివిధ దేశాలు%ౌ%ముఖ్యంగా దక్షిణ, ఆగ్నేయాసియా దేశాల నుంచి వచ్చిన 1.3 కోట్ల మంది వలస కార్మికులకు ఈ నిర్ణయం ప్రయోజనం కలిగిస్తుంది. కఫాలా అంటే అరబ్ భాషలో 'సెన్సార్‌షిప్' అని అర్థం. దీని ప్రకారం ఉద్యోగులపై దాదాపుగా యాజమాన్యాలకే పూర్తి నియంత్రణ ఉంటుంది. ఉద్యోగం మారాలన్నా లేదా దేశం విడిచి వెళ్లిపోవాలన్నా వారిదే నిర్ణయం. న్యాయ సహాయం పొందాలన్నా యజమానుల అనుమతి తప్పనిసరి.

**యజమానులదే నిర్ణయాధికారం**

1950వ దశకంలోనే ఈ వ్యవస్థను ప్రవేశపెట్టారు. చమురు సాయంతో సుసంపన్నమైన గల్ఫ్ ఆర్థిక వ్యవస్థలను నిర్మించడానికి చౌకగా లభించే విదేశీ కార్మికుల వ్యవహారాల పర్యవేక్షణ నిమిత్తం తొలుత ఈ వ్యవస్థను ఉద్దేశించారు. ప్రతి వలస కార్మికుడు కఫీల్‌గా పిలవబడే స్థానిక స్పాన్సరర్ చెప్పుచేతల్లో ఉంటాడు. కార్మికుల నివాసం, ఉద్యోగం, చట్ట ప్రతిపత్తి వంటి విషయాలలో అతనికి అధికారం ఉంటుంది. అయితే అనేక దశాబ్దాలుగా ఈ వ్యవస్థ దుర్వినియోగం అవుతోంది. ఉద్యోగుల పాస్‌పోర్టులను యాజమాన్యాలు స్వాధీనం చేసుకోవచ్చు. వేతనాలు ఆలస్యంగా ఇవ్వవచ్చు. లేదా నిరాకరించవచ్చు. కార్మికుల కదలికలపై ఆంక్షలు విధించవచ్చు. స్పాన్సరర్ అనుమతి లేకుండా కార్మికులు ఉద్యోగాలు మారలేరు. స్వదేశానికి పోలేరు. యజమానులు తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ అధికారులకు ఫిర్యాదు సైతం చేయలేదు. కఫాలా వ్యవస్థను హక్కుల సంఘాలు ఆధునిక బానిసత్వంతో పోలుస్తాయి.

**స్పాన్సర్‌షిప్ ముసుగులో..**

వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలంటూ మానవ హక్కుల సంఘాలు, అంతర్జాతీయ కార్మిక సంస్థలు, వివిధ దేశాల ప్రభుత్వాలు చాలా కాలంగా కోరుతున్నాయి. స్పాన్సర్‌షిప్ ముసుగులో గల్ఫ్ దేశాలు బలవంతంగా పనులు చేయిస్తున్నాయని, కార్మికుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నాయని అంత ర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ), పలు స్వచ్ఛంద సంస్థలు ఆరోపించాయి. సౌదీ జనాభాలో 42 శాతం మంది వలస కార్మికులే.

ఇంటి పనులు, నిర్మా ణాలు, వ్యవసాయం, ఇతర రంగాల్లో పనుల కోసం సౌదీ అరేబియా వారి పైనే ఆధారపడుతోంది. వలస కార్మికుల్లో ఎక్కువ మంది భారత్, బంగ్లాదేశ్, నేపాల్, ఫిలిప్పీన్స్ నుంచి వచ్చిన వారే. ఇంటి పనులు చేస్తున్న వారి పరిస్థితి సౌదీలో మరింత దుర్భరంగా ఉంటుంది. ముఖ్యంగా మహిళల పరిస్థితి దయనీయం. వారిది అక్కడ ఒంటరి బతుకే. చట్టపర మైన రక్షణ పరిమితంగానే ఉంటుంది. అధిక పనిగంటలు, జీతాల ఎగవేత, అవమానాలపై అనేక ఆరోపణలు ఉన్నాయి.

**గల్ఫ్ దేశాలు సైతం..**

అంతర్జాతీయ ఒత్తిడి కారణంగా సౌదీ అరేబియా ఎట్టకేలకు సంస్కరణలకు సిద్ధమైంది. ఇతర గల్ఫ్ దేశాలు కూడా ఇప్పుడు సౌదీ బాటలోనే నడుస్తున్నాయి. ఖతార్ ప్రభుత్వం 2022 ఫిఫా ప్రపంచకప్‌కు ముందు కార్మిక చట్టాలను సవరించింది.

# సంపాదకీయం

## అమెరికాలో నో కింగ్స్ ఉద్యమం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనపై ఏడాది తిరగకుండానే అమెరికాన్లు తిరుగుబాటు షురూ చేశారు. 2025, జనవరి 20న ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. మొదటి రోజు నుంచే సంచలన నిర్ణయాలు. అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్లు జారీ చేస్తూ అందరిలో భయం సృష్టించారు. రోజురోజుకూ తన పరిధిని మించి నిర్ణయాలతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు నిత్యం భయపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వ్యతిరేక శక్తులు పెరుగుతున్నాయి. తన నిర్ణయమే ఫైనల్ అన్నట్లు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇదే తరుణంలో ట్రంప్ వేధింపులతో విసిగిపోయిన అమెరికన్లు ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉద్యమం మొదలు పెట్టారు.అక్టోబర్ 18న అమెరికా అంతటా, అలాగే మిత్ర దేశాల్లోనూ 'నో కింగ్స్' పేరుతో భారీ నిరసనలు జరిగాయి. ఇది కేవలం రాజకీయ కార్యక్రమం కాదు.. రాజ్యాధికారానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఉద్యమంగా నిరసనకారులు పేర్కొంటున్నారు. దాదాపు 2,700 నగరాల్లో ఆందోళనలు జరగడం అమెరికా అధ్యక్షుడిపై వ్యతిరేకతకు అద్దం పడుతోంది. ఇందులో సుమారు 70 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి ప్రేరణ.. 2016లో ప్రారంభమైన 'ఇండివైజబుల్' అనే సంస్థ నుండి వచ్చింది, ఇది మొదట ట్రంప్ అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడింది. ఇప్పుడు, వేలాది సంస్థలు కలిసి ఈ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, టీచర్స్ ఫెడరేషన్, మూవ్ ఆన్ వంటి సంస్థలు ఇందుకు తోడ్పడుతున్నాయి.తాజాగా ఉద్యమకారులు.. ఒక కొత్త సూత్రాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో కనీసం 3.5 శాతం ప్రజలు స్థిరంగా వీధుల్లోకి దిగితే ప్రభుత్వం మారే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇది ఎరికా చెనోవెత్, మారియా స్టీఫెన్ వంటి రాజకీయ శాస్త్రవేత్తల పరిశోధన ఆధారంగా రూపొందించారు. ఈ సిద్ధాంతం ఉద్యమానికి శాస్త్రీయ చట్టబద్ధతను ఇచ్చినా, దానికీ పరిమితులు ఉన్నట్టు నిపుణులు కూడా సూచిస్తున్నారు.ప్రజలు, స్వతంత్ర సంస్థలు ట్రంప్‌పై అనేక ఆరోపణలు చేస్తున్నారు. పాలనా తీరుపై అభ్యంతరాలు చెబుతున్నారు. వలసదారుల నిర్బంధం, బహిష్కరణను వ్యతిరేకిస్తున్నారు. రాజ్యాంగ సంస్థలపై ఆధిపత్యం చెలాయించడాన్ని నిరసిస్తున్నారు. నేషనల్ గార్డ్స్‌ను నగరాలకు నియమించడాన్ని తప్పు పడుతున్నారు. ప్రజా ధనాన్ని తన సొంత అవసరాలకు వాడుకోవడంపై మండిపడుతున్నారు. కోర్టుల తీర్పులను లెక్కచేయకపోవడంపైనా జనాగ్రహం పెల్లుబిగుస్తోంది. పెట్టుబడిదారుల అనుకూల ఆర్థిక విధానాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నట్లు అమెరికన్లు భావిస్తున్నారు. ఈ చర్యల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ కుదేలవడంతోపాటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వినియోగదారులపై విపరీమైన భారం పడుతోంఇక నిరసనలపై ట్రంప్ స్పందిస్తూ.. 'వాళ్లు నన్ను రాజు అంటున్నారు, కానీ నేను కాను' అని ట్రంప్ వ్యాఖ్యానించినప్పటికీ, ఆయన స్వయంగా షేర్ చేసిన ఏఐ వీడియో ప్రపంచవ్యాప్తంగా విమర్శలకు దారితీసింది. ఆ వీడియోలో ఆయనను రాజుగా చూపిస్తూ నిరసనకారులపై దూషణ చేయడంపై జనం మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీడియో ద్వారా అధ్యక్షుడి భాషను కాకుండా, అహంకారంగా ప్రజలు భావిస్తున్నారు.ట్రంప్ పెట్టిన ప్రారంభ హెచ్చరిక రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై సైకాలజికల్ ప్రెజర్ సృష్టించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్‌కు అత్యాధునిక దాడి సామర్థ్యమున్న క్షిపణులు అందిస్తామని చెప్పడం ద్వారా అమెరికా మళ్లీ విధేయత చూపించే ప్రయత్నం చేసింది. అయితే ఆ ప్రకటన తర్వాత మాస్కో నుంచి తీవ్రమైన హెచ్చరికలు వచ్చాయి. "ఉక్రెయిన్కు క్షిపణులు ఇస్తే, రష్యా?అమెరికా సంబంధాలకు తిరిగిపోని నష్టం జరుగుతుంది" అని పుతిన్ స్పష్టంగా వార్నింగ్ ఇచ్చాడు. దెబ్బకు ట్రంప్ వెనక్కు తగ్గారు. ఓవల్ ఆఫీసులో ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్?కతో సమావేశమైతో మహాక్ క్షిపణుల అంశంపై మాట్లాడారు. జెలెన్స్?క, "అవి లభిస్తే పుతిన్ శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకుంటాడు" అని అభిప్రాయపడ్డారని అమెరికా మీడియా పేర్కొంది. కానీ ట్రంప్ మాత్రం "ప్రస్తుత సమయంలో అమెరికా నిల్వలను తగ్గించలేను. నా ప్రాధాన్యం యుద్ధాన్ని ముగించడం" అని స్పష్టంగా చెప్పారని సమాచారం. ఈ అభిప్రాయం ఆయన కొత్త విధానంగా భావిస్తున్నారు.పుతిన్‌తో జరిగిన ఇటీవల భేటీ కూడా ఈ మార్పుకు కారణమని వాస్తవాలు సూచిస్తున్నాయి. ట్రంప్, రష్యా సహకారం లేకుండా ఉక్రెయిన్ శాంతి సాధ్యం కాదనే నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఆయుధాలు పంపడంపై కాకుండా శాంతి చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీని వెనుక మరో అంశం కూడా ఉంది. అమెరికా అంతర్గత రాజకీయ ఒత్తిడి. కాంగ్రెస్‌లో కొందరు సెనేటర్లు యుక్రెయిన్‌కు ఆయుధాలు పంపడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీంతో ట్రంప్ నిర్ణయానికి రాజకీయ మద్దతు కూడా లభిస్తోంది.ట్రంప్ పదే పదే మాట మార్చుతున్నారని విమర్శలు వస్తున్నా, ఆయనకు ఇది ఒక ప్రతిస్పందనాత్మక దౌత్యతంత్రం కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. హెచ్చరికల ద్వారా రష్యాను భయపెట్టే ప్రయత్నం చేస్తూ, చివర్లో వెనక్కు తగ్గడం ద్వారా శాంతి ఆదిపత్యం చూపే వ్యూహం అవుతుందేమో అన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే ఈ యూటర్న్ ఆయన విశ్వసనీయతకు దెబ్బతీస్తోంది. ప్రపంచ నేతగా సామరస్యానికి బదులు అయోమయం సృష్టిస్తున్నారనే విమర్శలు పెరుగుతున్నాయి.'నో కింగ్స్' ఉద్యమం ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది.. వ్యక్తి పూజను వీడి.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారు. ప్రస్తుతం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అమెరికా విభజన దశను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో ప్రజల నిరసన శక్తి తక్షణ ప్రభావం చూపకపోయినా, ఇది ట్రంప్ సామ్రాజ్యాన్ని కూల్చి ఒక చారిత్రాత్మక మలుపు కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

# నారాయణ.. నారాయణ



**నెల్లూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** ఏపీ రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్ టాపిక్ గానే ఉంటుంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఉద్దేశించి మంత్రి నారాయణ చేసినట్లుగా భావిస్తున్న 'జీరో' వ్యాఖ్యలు టీడీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తన సీటును త్యాగం చేసిన వర్మకు, జనసైనికులు, కొందరు కూటమి నాయకుల నుంచి ఇప్పటికే అవమానాలు ఎదురవుతున్నాయి. తాజాగా మంత్రి నారాయణ వ్యాఖ్యలతో పిఠాపురం టీడీపీలో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరింది. పిఠాపురం టీడీపీలో వర్మ బలమైన నేతగా గుర్తింపు పొందారు. గతంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన రికార్డు ఆయనకుంది. 2024 ఎన్నికల్లో కూటమి ఒప్పందంలో భాగంగా ఈ సీటు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటాయించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలు, ముఖ్యంగా ఎమ్మెల్సీ పదవి హామీతో వర్మ తన సీటును త్యాగం చేశారు. పవన్ కల్యాణ్ విజయం కోసం ఆయన, ఆయన అనుచరులు క్రియాశీలకంగా పనిచేశారు. అయితే, ఎన్నికల ఫలితాల తర్వాత పిఠాపురంలో టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య సమన్వయం లోపించింది. ముఖ్యంగా వర్మకు, ఆయన అనుచరులకు జనసైనికుల నుంచి సరైన గౌరవం దక్కలేదనే ఆరోపణలు వచ్చాయి. జనసేన నేత, పవన్ సోదరుడు నాగబాబు వంటి నాయకులు సైతం పరోక్షంగా వర్మను ఉద్దేశించి సెటైర్లు వేయడం ఈ వివాదానికి ఆజ్యం పోసింది. అధిష్ఠానం ఆదేశాలకు కట్టుబడి వర్మ మౌనం వహించినప్పటికీ, ఆయన వర్గీయుల్లో అసహనం పెరిగింది., మంత్రి నారాయణ కొందరితో మాట్లాడినట్లుగా చెబుతున్న ఒక ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఆడియోలో, పిఠాపురంలో కూటమిలో జరుగుతున్న అంతర్గత విభేదాల గురించి ప్రస్తావిస్తూ? "వర్మ చాలా దూకుడు ఉన్న వ్యక్తి. పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత, మన పార్టీ నేత (వర్మ)తో వాళ్లకు (జనసైనికులకు) ఘర్షణ జరుగుతోంది. గత మూడు నాలుగు నెలల నుంచి అతన్ని (వర్మను) జీరో చేశాం" అన్నట్టుగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వర్మకు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. తాను చంద్రబాబు, లోకేశ్‌ల ఆదేశాల మేరకే మౌనంగా ఉన్నానని, పార్టీ బలోపేతం కోసమే ఎటువంటి విమర్శలకూ సమాధానం చెప్పడం లేదని వర్మ స్పష్టం చేశారు. "ఎవడో కర్మ అంటే నాకేంటి, ఎవడో గడ్డిపరక అంటే నాకేంటి. వర్మ అంటే ఏమిటో పిఠాపురం ప్రజానీకానికి తెలుసు" అంటూ మంత్రి నారాయణపై పరోక్షంగా సెటైర్లు వేశారు. తాను టీడీపీలో పిల్లర్ లాంటి వాడినని కూడా స్పష్టం చేశారు.వివాదం పెద్దదై, కూటమిలో ప్రకంపనలు సృష్టించడంతో మంత్రి నారాయణ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తన మాటలను వక్రీకరించారని, తాను పిఠాపురంలో టీడీపీ, జనసేన మధ్య ఉన్న విభేదాలను 'జీరో' చేశామని మాత్రమే చెప్పానని వివరణ ఇచ్చుకున్నారు. సోషల్ మీడియాలో కట్ అండ్ పేస్ట్ చేసి ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి నారాయణను వర్మ కలిసి చర్చించారు. ఈ భేటీ తర్వాత వర్మ మాట్లాడుతూ.. మంత్రి నారాయణపై వస్తున్న వార్తలు అసత్య ప్రచారాలని కొట్టిపారేశారు. పేటీఎం బ్యాచ్ చేసే అసత్య ప్రచారాలను నేను పట్టించుకోనని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన సమన్వయంతోనే పనిచేస్తున్నాయని, మంత్రి నారాయణ కాకినాడ జిల్లాలో వారధిగా పనిచేస్తున్నారని వర్మ ప్రకటించడం గమనార్హం.మొత్తంగా, మంత్రి నారాయణ వ్యాఖ్యలు కూటమిలోని వర్గపోరును ముఖ్యంగా టీడీపీ పరిస్థితిని మరోసారి బట్టబయలు చేశాయి. వర్మ త్యాగాన్ని కొందరు నాయకులు తేలికగా తీసుకుంటున్నారనే భావన టీడీపీ శ్రేణుల్లో బలపడింది. హైకమాండ్ జోక్యంతో ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ, వర్మ విషయంలో అధిష్ఠానం హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి, ఆయనకు దక్కాల్సిన గౌరవం లభించకపోతే పిఠాపురం టీడీపీలో అసంతృప్తి రాజుకునే ప్రమాదం లేకపోలేదు. ఈ పరిణామాలు కూటమి సమన్వయానికి సవాల్‌గా నిలుస్తున్నాయి.

# చెత్తతో కరెంట్ తయారీ



**తిరుపతి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** తిరుపతిలో చెత్తతో కరెంటు తయారు చేసే ప్లాంట్ మళ్ళీ మొదలైంది! 2016లో ఆగిపోయిన ఈ ప్రాజెక్టును ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ముందుకు తెచ్చింది. 33 ఎకరాల్లో 12 మెగా వాట్ల ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో కసరత్తు చేస్తున్నారు. చెత్తను వేరు చేసి, మండించి, విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. దీనితో తిరుపతి చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుకు మళ్లీ ప్రయత్నాలు మొదలయ్యాయి. 2016లో రూ.100 కోట్లతో 12 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్లాంట్ పెట్టాలని అనుకున్నారు. అప్పట్లో జిందాల్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కూడా జరిగింది. కానీ స్థలం దొరక్క ఆగిపోయింది.. దీంతో ఆ ప్రాజెక్ట్ అక్కడితో ఆగిపోయింది. ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ ప్రాజెక్టును మళ్లీ ముందుకు తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి క్లస్టర్ పరిధిలో 33 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని జులైలో ఆదేశాలు ఇచ్చింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ కూడా ఈ విషయంలో ఆలస్యం చేయొద్దని అధికారులకు సూచించారు. దీంతో అధికారులు ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్లాంట్ వస్తే తిరుపతిలో చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. ఈ ప్లాంట్‌లో, ముందుగా చెత్త బరువును తూకం వేస్తారు. ఆ తర్వాత, అందులోని లోహాలు, కరగని ప్లాస్టిక్, టైర్లు, గాజు వస్తువులు, భవనాల వ్యర్థాలు వంటివాటిని వేరుచేస్తారు. మండేందుకు అనువైన చెత్తను ఒక నిల్వ కేంద్రంలో (స్టోరేజ్ పిట్) నింపుతారు. ఈ నిల్వ కేంద్రంలో ఏడు వేర్వేరు భాగాలు ఉంటాయి. ప్రతిరోజు ఒక భాగంలో చెత్తను నిల్వ చేయడం ద్వారా, దానిలోని తడి శాతాన్ని తగ్గిస్తారు . ఎనిమిదో రోజున, ఆటోమెటిక్ క్రేన్ల సహాయంతో స్టోరేజ్ పిట్ నుంచి చెత్తను బాయిలర్‌లోకి పంపుతారు. బాయిలర్‌లో చెత్తను మండించడం వల్ల అందులోని నీరు ఆవిరిగా మారుతుంది. ఈ ఆవిరి శక్తిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తి అయిన విద్యుత్తును బాయిలర్ పక్కనే ఉన్న స్విచ్ యార్డుకు పంపిస్తారు. అక్కడి నుంచి, ఈ విద్యుత్తును ఏపీఎస్పీడీసీఎల్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు. ఈవిధంగా, వ్యర్థాలను ఉపయోగకరమైన విద్యుత్తుగా మార్చే ప్రక్రియ జరుగుతుంది. ఈ పద్ధతి పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. చెత్తను వేరు చేయడం, నిల్వ చేయడం, ఆపై మండించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. చెత్తను బాయిలర్‌లో కాల్చినప్పుడు, వెలువడే వాయువులను ఫ్లూగ్యాస్ క్లీనింగ్ పద్ధతిలో శుద్ధి చేస్తారు. ఈ ప్రక్రియలో స్లాక్డ్ లైమ్, యాక్టివేటెడ్ కార్బన్ వంటివి వాడతారు. శుద్ధి చేసిన వాయువులను 65 మీటర్ల ఎత్తులో ఉన్న పొగగొట్టం ద్వారా బయటకు వదులుతారు. చెత్తను కాల్చగా 14 శాతం ఫ్లైయాష్ మిగులుతుంది. ఈ ఫ్లైయాష్‌తో రోజుకు 7500 ఇటుకలు తయారు చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణతో పాటు, ఇటుకల తయారీకి అవసరమైన ముడిసరుకు కూడా లభిస్తుంది.కర్నూలు సభలో ఆసక్తికర సన్నివేశాలుతిరుపతి, చంద్రగిరి పరిసరాల్లో 12 మెగావాట్లతో ఈ పవర్ ప్లాంట్ ప్లాన్ చేస్తున్నారు. రోజుకు 600 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు అవసరం అవుతాయి. తిరుపతి నగరంలో పోగయ్యే చెత్త 227 మెట్రిక్ టన్నులు ఉంటుంది. ప్లాంటుకు రోజుకు 90 మెట్రిక్ టన్నుల చెత్త తరలిస్తారు.. మిగతాది తిరుపతి పరిసరాల నుంచి సేకరిస్తారు.ప్లాంటుకు రోజుకు 500 కేఎల్‌డీ నీళ్లు అవసరం అవుతాయి అంటున్నారు. మొత్తం మీద పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి.

# రైల్వే టిక్కెట్ రీ షెడ్యూల్ అవకాశం



**హైదరాబాద్, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** దేశంలో ప్రతి రోజూ కోట్లాది మంది ప్రజలు రైలులో ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రయాణికుల కోసం రైల్వే శాఖ వేలాది రైళ్లను నడుపుతోంది. తద్వారా ప్రజలు తక్కువ ఖర్చుతో సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అయితే, కొన్ని సార్లు ప్రయాణం ఫిక్స్ చేసుకున్నాక అనుకోకుండా మీ జర్నీ ప్లాన్ మారుతుంది. అతి కష్టమ్మీద బుక్ చేసుకున్న టికెట్ రద్దు చేసుకుంటే మళ్లీ బుక్ చేసుకోవడం కష్టమే. అందుకే మీరు టిక్కెట్‌ను క్యాన్సిల్ చేసుకోవలసిన అవసరం లేదని రైల్వేశాఖ చెబుతోంది. టికెట్ క్యాన్సిల్ సమస్యను పరిష్కరించడానికి, భారత రైల్వేశాఖ ఇప్పుడు ఒక కొత్త నియమాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, మీ జర్నీ తేదీ మారితే, టికెట్‌ను క్యాన్సిల్ చేయవలసిన అవసరం లేదు. మీరు ఇదివరకు బుక్ చేసుకున్న టికెట్‌తో మరేదైనా తేదీలో ప్రయాణించవచ్చు. అయితే రైల్వేశాఖ ఇందుకోసం కొన్ని షరతులు విధించింది. ఈ కొత్త నియమం ఎలా పని చేస్తుంది, ఎవరికి ప్రయోజనం చేకూరుస్తుందో ఇక్కడ తెలుసుకోండి. టికెట్ బుకింగ్ సిస్టమ్‌లో పెద్ద మార్పులు చేయడానికి భారతీయ రైల్వేశాఖ సిద్ధమవుతోంది. ఇప్పుడు ప్రయాణికులు టికెట్‌ను రద్దు చేయకుండా, వారి ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు. ఉదాహరణకు.. మీరు నవంబర్ 20న రైలు టికెట్ బుక్ చేసుకుంటే, జర్నీని నవంబర్ 22కి వాయిదా వేసుకోవాల్సి వస్తే.. అదే టికెట్‌ను రీషెడ్యూల్ చేయవచ్చు. ఈ సౌకర్యం పోర్టల్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకున్న కన్ఫర్మ్ టిక్కెట్‌లకు మాత్రమే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రైల్వే ప్రయాణికులు పాత టికెట్‌ను రద్దు చేసుకుని, కొత్త టికెట్‌ను బుక్ చేసుకుంటున్నారు. తద్వారా టికెట్ క్యాన్సిల్ ఛార్జీలు చెల్లించాలి. కొత్త రూల్ ద్వారా ఈ ఇబ్బంది ఉండదు. కొత్త తేదీలో రైలు ఛార్జీలు ఎక్కువగా ఉంటే, ప్రయాణికుడు పెరిగిన ఛార్జీల వ్యత్యాసాన్ని చెల్లించాలి. ఈ మార్పు ప్రయాణికులకు రైల్వే డిజిటల్ సేవలను మరింత సౌకర్యవంతంగా చేస్తుంది.ఈ కొత్త నియమం ప్రయాణికులకు టికెట్ రద్దు చేయకుండా, వినియోగించుకునేందుకు ఉపశమనం కలిగిస్తుంది. చాలాసార్లు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణాన్ని వాయిదా వేసుకుంటారు. దీనివల్ల టికెట్‌ను రద్దు చేస్తే 25 శాతం నుండచి 50 శాతం వరకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో మరీ ఆలస్యమైతే ఎలాంటి రీఫండ్ కూడా ఉండదు. ఇకనుంచి రైల్వే ప్రయాణికులు తమ టికెట్‌ను రద్దు చేయకుండా ప్రయాణించాలని యోచిస్తోంది. అందుకు బదులుగా ట్రావెల్ డేట్ అప్‌డేట్ చేసుకుంటే సరిపోతుంది. రైల్వేశాఖ కొత్త రూల్ ద్వారా ప్యాసింజర్స్ సమయం, డబ్బు రెండు ఆదా అవుతాయి. కొత్త తేదీలో అదే సీటు మళ్లీ కన్ఫర్మ్ అవుతుందని కాదు. సీటు లభ్యత ఆధారంగా టికెట్ నెంబర్ మారుతుంది. నివేదికల ప్రకారం, రైలు మిస్ అయిన సందర్భంలో కూడా ప్రయాణికులకు పాక్షిక రీఫండ్ ఇవ్వాలని ప్లాన్ చేస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా విడుదల కాలేదు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన పామిడి సాకే ఓబులేష్



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామి రెడ్డి, వైఎస్సార్సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతమ్మ , అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆదేశాల ప్రకారం అనంతపురం జిల్లా వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పామిడి సాకే ఓబులేసు బుధవారం తాడేపల్లి గూడెంలోని క్యాంపు ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం గుంతకల్ నియోజకవర్గంలోని పలు విషయాల గురించి చర్చించారు. ఆయనవెంట పలువురు వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

## డీఆర్సీ సమావేశాలకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆహ్వానించాలి

- రాజకీయ పార్టీల జిల్లా నాయకుల డిమాండ్



**విజయవాడ, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** డి.ఆర్.సి సమావేశాలకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ముఖ్య నేతలు కూడా ఆహ్వానించాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీలకు చెందిన నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా అభివృద్ధిపై సమగ్ర సమీక్ష జరుగుతుంది కాబట్టి, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహి స్తున్నటువంటి మంత్రులు, ఎన్నికైన శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొనడం అనే ప్రక్రియ మొట్ట మొదటినుండివస్తున్నటువంటి సాంప్రదాయమైన రాజ్యాంగం కల్పిస్తున్న ప్రభుత్వ నిర్ణయం. కానీ గత వైసిపి ప్రభుత్వం ఈ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చి అధికార పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయిన శాసనసభ అభ్యర్థుల్ని డి.ఆర్.సి. సమావేశంలో కూర్చోబెట్టి వారి సలహాలు, సూచనలు తీసుకోవడం వారికి డి.ఆర్.సి. సమావేశాల్లో ప్రాధాన్యత కల్పించడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వం అనుసరించిన పద్ధతిని ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనుసరిం చడం సమంజసం, సహేతుకం కాదు. ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత కలిగిన జిల్లా ప్రభుత్వ అధికారులు అదే విధానాన్ని కొనసాగించాలని అనుకొంటే ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో పాటు ఓడిపోయిన శాసనసభ అభ్యర్థులతో కలిపి జిల్లాలో గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీల ప్రతినిధులను కూడా డి.ఆర్.సి సమావేశాలకు ఆహ్వానించా లని, తద్వారా జిల్లాలో నెలకొని ఉన్న వివిధ సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు సూచించే అవకాశం ఉంటుందని కోరుతున్నాము. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకొని జిల్లాలోని రాజకీయ పక్షాల ముఖ్య నేతలను డి.ఆర్.సి. సమావేశాలకుఆహ్వానించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, నగర సిపిఐ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్, ఒంగోలు సిటీ బి.యస్.పి. ప్రెసిడెంట్ బాల బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య, ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.సుధీర్ వర్మ, ఆప్ జిల్లా నాయకులు జి.దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన టీడీపీ నాయకులు



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** అనంతపురం జిల్లా పామిడి పోలీస్ స్టేషన్ సందర్శించడానికి వచ్చిన జిల్లా ఎస్పీ వి.జగదీష్ని పోలీస్ స్టేషన్లో పామిడి మండలం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బొల్లు శ్రీనివాస్ రెడ్డి, కత్రిమల ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ కుమార్. డేంజర్ రఫీ, పల్లె శ్రీనివాసులు, టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**రాయదుర్గం, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** అనారోగ్యానికి గురై కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర చికిత్స చేయించుకున్న పలువురికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బుధవారం రాయదుర్గంలోని తన స్వగృహంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులు పంపిణీ చేశారు. కనేకల్కు చెందిన ఫక్రుమబీకి రూ. 2,12,213, కదిరంపల్లికి చెందిన తగ్గుపర్తి భానుకు రూ. 2,00,000, కనేకల్లు టౌన్కు చెందిన పద్మావతి కుటుంబాలకు రూ. 20,000 చొప్పున అందచేశారు. పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆపరేషన్లు చేయించుకొన్నవారు అవసరమైన బిల్లులు సకాలంలో సమర్పిస్తే ఆర్థిక సహాయం అందించే ప్రయత్నం చేస్తానని ఆయన సూచించారు.



# రూ.300 కోట్ల మోసం చేసిన కొత్తచెరువు దాల్ మిల్ సూరి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్

**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** వ్యాపారాల ముసుగులో రైతులను వ్యాపారస్తులను దాదాపు 300 కోట్ల దాకా మోసాలకు పాల్పడడమే కాక, కొత్తచెరువులోని ఒక భూ వివాదంలో జరిగిన అత్యాయత్నం కేసులో గత ఆరు నెలల నుండి పరారీలో ఉన్న కొత్తచెరువుకు చెందిన దాల్ మిల్ సూరిని వరంగల్లో అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ వెల్లడించారు. ఈ సందర్భముగా జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన మీడియా సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పి ఎస్. సతీష్ కుమార్ ఐపిఎస్ , డిఎస్పి విజయ్ కుమార్ తో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. మోరిమి శెట్టి సురేష్ ఏ దాల్ మిల్ సూరి( 53) తండ్రి వెంకటరామప్ప, వృత్తి దాల్ మిల్ వ్యాపారము, ఇంటి నెంబర్ 1/195, ధర్మవరం రోడ్, కొత్తచెరువు గ్రామము మరియు మండలము శ్రీ సత్య సాయి జిల్లాకు చెందినవాడు. తన వ్యాపార వ్యూహాలతో, మోసాలతో రైతులకు అధిక లాభాలు ఆశ చూపించి, అప్పు మీద ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, హెూల్సేల్ వ్యాపారం పేరుతో అమాయక రైతులను / సన్నకారు వ్యాపారులను మోసం చేసి, వారి వద్ద నుండి భారీ మొత్తాలను దోచుకొని వారికి భారీ ఆర్థిక నష్టాన్ని కలుగజేశాడు. వీటితోపాటు అనేక మోసాలు, వైట్ కాలర్ నేరాలు, ఎస్సీ, ఎస్టీ కులాల వారిపై దౌర్జన్యాలు వంటివి కూడా చేశాడు. ఇతనిపైన శ్రీ సత్య సాయి జిల్లాలో - 26 కేసులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మరో 26 కేసులు, వీటితోపాటు కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలలో మరికొన్ని కేసులు కలిపి మొత్తం 57 కేసులు నమోదయ్యాయన్నారు, వీటిలో కొన్ని నేరములు రాజీ పడడము, మరికొన్ని నేరాలు సివిల్ నేరాలుగా క్లోజ్ చేయడమైనవన్నారు. మరిన్ని కేసులో చార్జ్ షీట్స్ నమోదు కాబడి కోర్టులలో విచారణ దశలో ఉన్నవి. మిగిలిన కేసులు దర్యాప్తు దశలో ఉన్నాయన్నారు. నిందితుడు అరెస్టు కాబడినందు వలన దర్యాప్తు దశలో ఉన్న కేసులలో దర్యాప్తు త్వరగా పూర్తి అయ్యేలా, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసులలో త్వరగా విచారణ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టి, నిందితుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటా మన్నారు,గత ఆరు నెలల నుండి పరారీలో ఉన్న దాల్ మిల్ సూరి కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి వరంగల్ లో అరెస్టు చేయడం జరిగిందన్నారు. సూరిని ఆర్గనైజెడ్ క్రిమినల్గా గుర్తిస్తూ ఇతనిపైన ఆర్గనైజెడ్ క్రైమ్ క్రింద కేసులు నమోదు చేయడము జరిగిందన్నారు. అదే విధంగా ఇతనిపైన పీడీ యాక్ట్ క్రింద చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు, దీనిని సవాల్ చేస్తూ సూరి హైకోర్ట్ లో పిటీషన్ వేయడము జరిగినదనీ, ఏపి హైకోర్ట్ వారు ఇతని నేర చరిత్రను పరిశీలించి ఇతని పీటీషన్ ను డిస్మిస్ చేయడము జరిగిందన్నారు, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. నిందితుడు దాల్ మిల్ సూరి, తన తమ్ముడు పాండు మరియు కుటుంబసభ్యులతో కలిసి రైతులు, వ్యాపారస్తులను మోసగించి సుమారు 300 కోట్ల రూపాయలను ఆర్జించారు. నిందితుడు మరియు వారి





కుటుంబ సభ్యుల ఆస్థులను జప్తు కాబడే విదంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఎవరైనా వ్యక్తులు ఈ తరహాలో రైతులను మోసం చేస్తూ పదే పదే ఇటువంటి నేరములు చేసినయెడల వారిపై ఆర్గనైజెడ్ క్రైమ్ క్రింద కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ క్రింద వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. రైతులు, వ్యాపారస్తులు ఇటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కేసులో కీలకంగా పనిచేసిన డీఎస్పీ విజయ్ కుమార్, కొత్తచెరువు సీఐ మారుతి శంకర్ సిబ్బందిని , జిల్లా ఎస్పీ అభినందించారు. సమావేశంలో ఎస్పీతో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఎస్బిసిఐ వెంకటేశ్వర్లు, కొత్తచెరువు సీఐ మారుతి శంకర్, సిఐలు శ్రీనివాసులు, గోపీనాథ్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద మహిళ కన్నీళ్లు తుడిచిన కనేకల్ పోలీసులు

**కనేకల్, సూర్య వాస్తవం అక్టోబర్ 22 :** కనేకల్ పోలీసులు ఓ పేద మహిళ కన్నీళ్లను తుడిచారు. సీసీ కెమెరాల సహాయంతో మహిళ పోగొట్టుకున్న రూ. 22 వేల నగదు, ఆధార్ కార్డులు, బ్యాంక్ పాస్బుక్, ఏటీఎం కార్డును గుర్తించి బాధితురాలికి అప్పగించారు పోలిసులు. వివరాల్లోకి వెళ్తే.. అక్టోబర్ 17వ తేదీ సాయంత్రం కనేకల్ మండలం గోపులాపురం గ్రామానికి చెందిన గీతమ్మ అనే మహిళ పొదుపు సంఘంలో తీసుకున్న అప్పు చెల్లించడానికి కనేకల్కు వచ్చింది. అప్పు కోసం తెలిసిన వారి వద్ద నుంచి రూ. 22 వేల రూపాయలు తీసుకుని గోపులాపురం వెళ్లడానికి కనేకల్ క్రాస్ వద్ద ఉన్న రద్దీ ఆర్టీసీ బస్సులో ఎక్కే సమయంలో తన వద్ద ఉన్న నగదు, మూడు ఆధార్ కార్డులు, యూనియన్ బ్యాంక్ పాస్బుక్, ఏటీఎం కార్డు ఉన్న కవరును కిందపడవేసుకుంది.తర్వాత ఆ కవరు పోయిందని గ్రహించిన గీతమ్మ కనేకల్ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసింది. దీనిపై కనేకల్ ఎస్ఐ నాగమధు, ప్రొబేషనరీ ఎస్ఐ నారాయణ రెడ్డి సిబ్బందితో కలిసి కణేకల్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించగా, ఒక మహిళ కవరును తీసుకున్నట్లు గుర్తించారు. పోలీసులు ఆ మహిళను ట్రేస్ చేసి విచారించగా, ఆమె అనంతపురం



ఆసుపత్రికి వెళ్తున్నప్పుడు కవర్ దొరికిందని తన వెంట తీసుకెళ్లినట్లు తెలిపింది. అనంతరం తిరిగి వచ్చాక ఆమె ఆ కవరును పోలీసులకు అప్పగించింది.పోలీసులు ఆ నగదు, ఆధార్ కార్డులు, పాస్బుక్, ఏటీఎం కార్డులను బాధితురాలు గీతమ్మకు స్టేషన్లో అందజేశారు. ఆమె ఆనందానికి అవధులు లేకుండా కనేకల్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.ఎస్సై నాగ మధు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ (ఐపిఎస్) ఆదేశాల మేరకు కనేకల్ క్రాస్ వద్ద ఉన్న జంక్షన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని దీని ద్వారానే గీతమ్మ నగదును గుర్తించామని సీసీ కెమెరాలు ముఖ్య పాత్రగా పోషించయని తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా తమ విలువైన నగదును,వస్తువులను తీసుకుని వెళుతున్న సమయంలో జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండి తీసుకుని వెళ్లాలని ప్రజలకు సందేశం ఇచ్చారు.

# బీసీల రిజర్వేషన్లపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్

**డోన్, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** కర్నూలు పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ సంఘం దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు షణ్ముఖంతోపాటు బీసీ నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై బీసీలు ఆందోళనలు చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించారని కొందరు కుట్ర చేసి రిజర్వేషన్లు అందకుండా చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు 26 శాతం నుంచి 34 శాతానికి రిజర్వేషన్లు పెంచారని తెలిపారు. వైసీపీ నాయకులు బీసీ రిజర్వేషన్లపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. బీసీల రిజర్వేషన్లపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని చెప్పారు. ఎన్నికల ముందు



బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంతోపాటు కొన్ని అమలు చేశారన్నారు. షణ్ముఖం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే బీసీల అభివృద్ధి కోసం అన్నారు. కూటమి ప్రభుత్వం లో బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బీసీ నేతలు రాంబాబు, సుజాత, కృష్ణాజీరావు, శివన్న, గణేష్, బీసన్న ఈశ్వరయ్య, రాజశేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 28 నుంచి రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీస్ క్రీడా పోటీలకు ఎంపికలు

**రాయచోటి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** రాష్ట్ర క్రీడా అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఎస్ ఏ ఏ పి) ఆధ్వర్యంలో నిర్వహించబడు తున్న సెంట్రల్ సివిల్ సర్వీస్ కల్చరల్, స్పోర్ట్స్ బోర్డ్ (సి.సి.ఎస్.సి మరియు ఎస్.బి) వార్షిక క్రీడా పోటీలు "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు - 2025-26" లో పాల్గొనుటకు అర్హత కలిగిన క్రీడాకారు లను ఎంపిక చేసేందుకు జిల్లా స్థాయిలో అక్టోబర్ 28 నుండి 30 వరకు ఎంపిక పోటీలు నిర్వహించ బడతాయని ఈ ఎంపికల ద్వారా రాష్ట్ర స్థాయి పోటీలు నవంబర్ 5 నుండి 8 వరకు జరుగనున్నాయని ఈ క్రీడా పోటీల్లో మొత్తం 19 క్రీడా విభాగాలలో అథ్లెటిక్స్, బాడ్మింటన్, చెస్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, కబడ్డీ, బాస్కెట్ బాల్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, ఖోఖో, యోగా, ఉత్తమ శరీర నిర్మాణం (బెస్ట్ ఫిజిక్), డాన్స్, మ్యూజిక్, మార్షల్ ఆర్ట్స్ తదితర జిల్లా స్థాయి సివిల్ సర్వీస్ టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన అన్ని విభాగాల ఉద్యోగులు (పురుషులు మరియు మహిళలు) తమ పేర్లను అక్టోబర్ 27, 2025 సాయంత్రం 5:00 గంటలలోపు జిల్లా క్రీడా కార్యాల యంలో నమోదు చేసుకోవాలని, ఈ ఎంపికలు ఎస్.డి.ఏ క్రీడా మైదానం, నక్క వాండ్ల పల్లె, రాయచోటి లో నిర్వహించబడతాయని



ఇతర వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9154731106 మరిన్ని వివరాలకు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయం, రాయచోటి వారిని సంప్రదించ వలసినదిగా తెలియజేయడమైనది. ఈ పోటి లలో పాల్గొనదలచిన అభ్యర్థులు తమ డిపార్ట్‌మెంట్ ఐడి కార్డు, ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావలసిందిగా అన్నమయ్య జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి జి.చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏఎస్పీకే గతిలేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటి?

**డీజీపీ, డీఐజీ, ఎస్పీ చేతగానితనంతోనే ఈ దుస్థితి - ఇలాగే ఉంటే సామాన్యులు కూడా మిమ్మల్ని గౌరవించరు**

**రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుతోనే ఇలాంటి పరిస్థితులు - చట్టం తన పని తాను చేసుకునే పరిస్థితి తీసుకురండి**

**చంద్రబాబూ.. మీరేం పోలీసుల గౌరవాన్ని పెంచుతారు? - కూటమి పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు**

**వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**





**అనంతపురం, సూర్య వాస్తవం, అక్టోబర్ 22 :** అధికార పార్టీ నేతల అరాచకాలపై వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పట్ల మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వ్యవహరించిన తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం గుత్తిలో నిర్వహించిన 'రచ్చబండ'లో అనంత మాట్లాడారు. తాడిపత్రిలో అమరవీరుల దినోత్సవం రోజే పోలీసుల సమక్షంలోనే "రేయ్ ఏఎస్పీ.. ఎస్పీ లేకపోతే మీ ఇంట్లోకి దూరేవాడిని" అంటూ జేసీ ప్రభాకర్‌రెడ్డి బెదిరించడాన్ని చూస్తే ఈ ప్రభుత్వంలో సామాన్యులకే కాదు.. చివరకు ఐపీఎస్‌లకూ రక్షణ లేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. 24 గంటలు గడిచినా డీజీపీ, డీఐజీ, ఎస్పీ స్పందించలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. సాక్షాత్తూ ఏఎస్పీకే గతిలేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పోలీసుల గౌరవాన్ని పెంచుతాం.. అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అమరవీరుల దినోత్సవం రోజున ప్రసంగించారని, అదే రోజు తాడిపత్రిలో ఒరేయ్ ఏఎస్పీ అంటుంటే ఇక మీరేం పోలీసుల గౌరవాన్ని పెంచుతారని మండిపడ్డారు. పోలీసులు చట్టప్రకారం నడుచుకోవాలని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. "డీజీపీ, డీఐజీ, ఎస్పీలకు చీమునెత్తురు ఉంటే.. మీరు ఐపీఎస్ హోదాలో ఉన్నామని అనుపించుకోవాలంటే చట్టాన్ని తన పనిచేసుకోనివ్వండి. అప్పుడే మీకు గౌరవం పెరుగుతుంది. లేకపోతే సామాన్యులు కూడా మిమ్మల్ని గౌరవించరు" అని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు.

**రైలు పట్టాలపై పడుకోబెడతానన్నా కేసు పెట్టరా?**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 16 నెలలుగా అరాచక పాలన సాగుతోందని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఎక్కడ చూసినా దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. "భూ కబ్జాలు, కల్తీ మద్యం అమ్మకాలు, ఎటుచూసినా పేకాట క్లబ్బులు.. తోటలు, లాడ్జిల్లోనూ పేకాట రాజ్యమే. పిల్లలపై కూడా అత్యాచారాలు జరుగుతున్నాయి. 9వ తరగతి చదువుతున్న బాలికపై అత్యాచారం చేస్తే చివరకు ఆ బాలిక బిడ్డను ప్రసవించిన పరిస్థితి" అని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతకల్లు ఎమ్మెల్యే జర్నలిస్టులను కూడా బెదిరించే స్థాయికి వచ్చారన్నారు. రైలు పట్టాలపై పడుకోబెడతానని బెదిరించినా ఒక్క కేసు నమోదు చేయలేదన్నారు. కానీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే మాత్రం కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపు మా పార్టీలోకి రండి.. వైసీపీ తరపున నామినేషన్ కూడా వేయకూడదని గుంతకల్లు ఎమ్మెల్యే బెదిరిస్తే సీఎం స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు ఒక్కరు కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. అనంతపురంలో ఎమ్మెల్యే, ఆయన అనుచరులు భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. చివరకు నిందితులను పోలీస్‌స్టేషన్‌కు వచ్చి బయటకు తీసుకెళ్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. సామాన్యులు, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఏదైనా సమస్య వచ్చి స్టేషన్‌కు వెళితే కేసులు కూడా రిజిస్టర్ చేయరని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆస్తికే కాదు.. కుటుంబ సభ్యులకూ భద్రత లేదని అనంత మండిపడ్డారు.

# పామిడిలో వైయస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ



**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** పామిడి పట్టణంలో గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ, పామిడి పేమ్మక చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు పామిడి టౌన్"ప్రజా వైద్యం – ప్రజల హక్కు" మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సిపి కోటి సంతకాల సేకరణ మరియు అనుబంధ విభాగాల కమిటీలు నియామక రచ్చబండ కార్యక్రమాన్ని, పామిడి టౌన్ పలు వార్డులలో వైయస్సార్సిపి కార్యకర్తల ద్వారా సంతకాలను సేకరించుటకు టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, కొండాపురం భాస్కర్ రెడ్డి అన్న, ప్రతిష్ రెడ్డి,టౌన్ ఉపాధ్యక్షులు శివ రాథోడ్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు మీసాల రామచంద్ర, మైనార్టీ లీడర్ బాబా సాహెబ్, రజాక్, యూత్ లీడర్ పెద్దకాల వినోద్, కొండాపురం నరసింహా, బాబు రెడ్డి, జమ్మన్న, రంగ, ఆర్ డి టి ఐ వారు, రామంజి, సూరి, నారాయణ, మహేష్ రెడ్డి, శివ, బాలు, ఆది, నాలుగో వార్డ్ ఓబులేసు, బాలు, అన్నివార్డులకు సంబంధించిన వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


# ఆదాయ వనరులతోనే అభివృద్ధి : జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం, సూర్య వాస్తవం, అక్టోబర్ 22: జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి భవనంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "గ్రామ పంచాయితీ స్వంత ఆదాయ వనరులు"పై మండల అభివృద్ధి అధికారులకు, డిప్యూటి యం.పి.డి.ఓలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామాలే దేశ పట్టు కొమ్మలుగా అభివర్ణించారు. అలాంటి గ్రామాలలో పటిష్టమైన పిఆర్ శాఖలోని మూడంచెల వ్యవస్థలో కీలకమైన గ్రామ పంచాయతీలు స్వశక్తితో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే పంచాయతీ సొంత నిధులను మెరుగుపరచి, పంచాయితీకి ఆదాయాన్ని సృష్టించే వనరులను ఏర్పరచుకోవడం, వాటిని కాపాడుకోవడం చాలా కీలకం. అలాంటి అంశాన్ని ఈ శిక్షణ సారాంశంగా ఎన్నుకోవడం చాలా సంతోషకరమని, అధికారులందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, అనంతరం పంచాయతీలలో స్వంత ఆదాయ వనరులను పెంపొందించి, పంచాయతీలను సమగ్ర అభివృద్ధి దిశలో నడిపించాలని దిశా నిర్దేశం చేశారు. ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్బయ్య, ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు పాల్గొన్నారు.



# పామిడి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ జగదీష్

**పామిడి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** అనంతపురం జిల్లా ఎస్పీ వి.జగదీష్ ఐపీఎస్ బుధవారం పామిడి పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు కేసుల పరిశీలన సిబ్బంది పనితీరు పరిసరాల పరిశుభ్రతను సమీక్షించి పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరగా న్యాయం అందించాలి. ప్రజలతో మర్యాదపూర్వకంగా వినయంగా వ్యవహరించి పోలీస్ వ్యవస్థపై విశ్వాసం పెంచాలి అన్నారు. నేరాల విచారణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెంచాలని, గస్తీ చర్యలను బలోపేతం చేయాలని ఫిర్యాదులను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై శ్రద్ధ వహించాలన్నారు. ప్రజల సమస్యలను ఆలకించి తక్షణ సహాయం అందించడమే పోలీస్ విధి అని గుర్తుచేశారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తంచేసిన ఎస్పీ, కొన్ని మార్పులపై సూచనలు చేశారు. ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీతో పాటు గుంతకల్లు డీఎస్పీ ఏ. శ్రీనివాస్, పామిడి సి.ఐ యుగంధర్, ఎస్పీ సీసీ ఆంజనేయ ప్రసాద్ ఉన్నారు. స్టేషన్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.






## అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలి

- భారీ వర్షాల నేపథ్యంలో సహాయక చర్యలకు కంట్రోల్ రూమ్
- (08561-293006)ను సంప్రదించండి
- జిల్లా ప్రజలకు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సూచన



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** అన్నమయ్య జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయవలసిందిగా ప్రజలకు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సూచించారు. బుధవారం సాయంత్రం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుండి హోం శాఖ మంత్రి అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్, అగ్నిమాపక శాఖ, తదితర బలగాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా రహదారులు, భవనాల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక మరియు విపత్తుల నిర్వహణ శాఖ తదితర శాఖల అధికారులకు భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. జిల్లాలో వాగులు వంకల దగ్గర ఉన్న రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రహదారులు మరియు భవనాలు శాఖ అధికారిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని తగిన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయాలని సూచించారు. సహాయక చర్యలకు అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను (08561-293006) సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

## రాజంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ ధీరజ్




**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ బుధవారం రాజంపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, కేసుల పరిశీలన, సిబ్బంది పనితీరు, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించి పలు సూచనలు చేశారు. ఎస్పీమాట్లాడుతూ "పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తిచేసి బాధితులకు త్వరగా న్యాయం అందించాలి. ప్రజలతో మర్యాదపూర్వకంగా, వినయంగా వ్యవహరించి, పోలీస్‌వ్యవస్థపై విశ్వాసం పెంచాలి" అన్నారు. అలాగే నేరాల విచారణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెంచాలని, గస్తీ చర్యలను బలోపేతం చేయాలని, ఫిర్యాదులను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని సూచిం చారు. సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యం, ఫిట్‌నెస్ పై శ్రద్ధ వహించాలన్నారు. ప్రజల సమస్యలను ఆలకించి తక్షణ సహాయం అందించడమే పోలీస్ విధి అని గుర్తు చేశారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ , కొన్ని మార్పులపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ సీఐ నాగార్జున, ఎస్ఐ వెంకటేశ్వర్లు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భార్య హత్య కేసులో నిందితుడి అరెస్ట్



**రాయదుర్గం, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** నియోజకవర్గ పరిధిలోని డి హిరేహాల్ మండలం మురిడి గ్రామానికి చెందిన నాగమణి అనే వివాహిత హత్య కేసులో ముద్దాయి అయిన ఆమె భర్త హనుమంతరాయను బుధవారం అరెస్టు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తెలిపారు ఆయన వివరాల మేరకు నిందితుడు హనుమంతరాయ తన భార్యపై అనుమానం పెంచుకొని దాంతో పాటు తాగుడుకు బానిస అయినాడు ఈ క్రమంలోనే ఆమె వద్ద తాగడానికి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వచ్చేవాడని ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో కక్షను పెంచుకొని నిద్రిస్తున్న సమయంలో ఆమెను గొడ్డలితో హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని వారు తెలిపారు ఆమెను తరచూ అనుమానించేవాడని ఇది కూడా ఒక కారణంగా ఆయన చెప్పారు నిందితుడు కల్యం బస్టాండ్ వద్ద ఉండగా అరెస్టు చేసి అతని వద్ద నుంచి హత్య కు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు హత్య కేసులో నిందితుడిని 24 గంటల లోపు గుర్తించి అరెస్టు చేసినందుకుగాను జిల్లా ఎస్పీ జగదీష్ డిఎస్పి రవిబాబుల నుంచి సిఐ వెంకటరమణ ఎస్సై ప్రసాదరెడ్డి లను అభినందించినట్లు వారు తెలిపారు.

## మదనపల్లె సొసైటీ ఎన్నికలకు 8 నామినేషన్లు దాఖలు



**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** మదనపల్లె సొసైటీ సంఘాల ఎన్నికకు బుధవారం 8 నామినేషన్లు దాఖలైనట్లు కో-ఆపరేటివ్ సొసైటీ డిప్యూటీ రిజిస్టార్ రోషన్ జమీర్ తెలిపారు. మదనపల్లె కో-ఆపరేటివ్ సోసైటీ ఎన్నికలపై 299మందితో ఓటర్ల తుది జాబితా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విడుదలచేసి, ఎన్నికల షెడ్యూల్ మేరకు 22న నామినేషన్ల స్వీకరణ జరిగిందన్నారు. 23న పరిశీలన, 24న నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థులను ప్రకటించి గుర్తులిస్తామన్నారు. ఎన్నికలు 29న జరిపి అదే రోజే ఫలితాలను ప్రకటిస్తామని తెలిపారు.

## ప్రజా సేవలో 'మర్యాద', కేసుల్లో 'వేగం' తప్పనిసరి

- చిట్వేల్ ఠాణా తనిఖీ చేసిన ఎస్పీ ధీరజ్



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** అన్నమయ్య జిల్లా పోలీస్ సేవల్లో పారదర్శకత, సమర్థతను పెంచే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ బుధవారం నాడు చిట్వేల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో స్టేషన్ నిర్వహణ, రికార్డులు, కేసుల పురోగతి మరియు సిబ్బంది సంక్షేమంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. పాత భవనం కావడంతో స్టేషన్‌కు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి, సక్రమంగా నిర్వహించాలని సూచించారు. "సీసీటిఎన్ఎస్" లో అన్ని కేసుల వివరాలను ఎప్పటికప్పుడు, నిక్కచ్చిగా అప్‌లోడ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నమోదైన కేసుల విచారణను వేగవంతం చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయంఅందించాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో, సాధారణ ప్రజలతో మర్యాదపూర్వకంగా, వినయంగా మాట్లాడాలని సిబ్బందికి గట్టిగా సూచించారు. చిట్వేల్ పోలీస్ స్టేషన్ జిల్లా సరిహద్దులో ఉన్నందున, అనుంపల్లి చెక్ పోస్ట్ వద్ద నిరంతరం, పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు. సిబ్బంది సంక్షేమంపై దృష్టి సారించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించి, మెరుగైన పని వాతావరణాన్ని కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ చిట్వేల్ ఎస్ఐ జి. నవీన్ బాబు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'భేటీ భచావో'పై అవగాహన సమావేశం



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** గోరంట్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిడిఓ కమలాబాయి మరియు సోమందేపల్లి ప్రాజెక్టు సిడిపివో డాక్టర్ శాంత లక్ష్మి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి గోరంట్ల మండలం లోని , ఐసీడీఎస్ సూపర్వైజర్లు నాగరాణి , మంజుల,శంకరమ్మ మరియు మండలం లోని అన్ని సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు హాజరయ్యారు ,ఈ కార్యక్రమంలో సిడి పీఓ గా మాట్లాడుతూ భేటీ భచావో భేటీ పడావో కార్యక్రమం పై దృష్టి సారించాలని గోరంట్ల మండలం లోని ఏ గ్రామం లో బాల్య వివాహాలు జరగకూడదని సూచించారు, దీని పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు.ప్రతి శనివారం స్కూల్స్ కు వెళ్ళి కిశోర వికాసంపై బాలికలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే అంగన్వాడి కేంద్రాలు తరచూ సందర్శించి పిల్లల పెరుగుదల పర్యవేక్షణను పరిశీలించాలని, ప్రీ స్కూల్ కార్యక్రమాలలో అంగన్వాడి కార్యకర్తలకు తగిన సహకారం అందించాలని కోరారు. ఎంపిడిఓ కమలాబాయి మాట్లాడుతూ మహిళా శిశు సంరక్షణ చాలా ముఖ్యమైనదన్నారు, ఎం ఎస్ కే లు అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే సరుకులు , ఐసీడీఎస్ సేవలపై గ్రామాలలో అవగాహన కల్పించాలని సూచించారు, తరచూ అంగన్వాడి కేంద్రాలను సందర్శించాలని సూచించారు.

## మృతురాలి కుటుంబానికి నిమ్మల శ్రీధర్ ఆర్థిక సాయం



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** గోరంట్ల మండలంలోని గోరంట్ల పట్టణంలో గల రాజీవ్ కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త శ్రీనివాసులు భార్య నందిని అనారోగ్య కారణాల వలన మరణించారు, ఈవిషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు వారి ఇంటికి వెళ్ళి పూలమాలలు వేసి, వారి కుటుంబాన్ని పరామర్శించిన గోరంట్ల టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి మరియు పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు నందిని అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం టీడీపీ మండల నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ ఆర్థిక సాయం అందించారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్,మాజీ వార్డ్ మెంబెర్ పసుపులేటి శ్రీనివాసులు, గంగంపల్లి సుబహాన్, ప్రతాప్ నాయుడు, బూత్ కోకన్వీనర్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.


## స్కూటరిస్టు మృతికి కారణమైన లారీ డ్రైవర్‌కి జైలు శిక్ష



**మదనపల్లె, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** మదనపల్లె శానిటరియం వద్ద లారీతో ముందు వెళుతున్న బైక్‌ను ఢీకొట్టి, అతని మృతికి కారణమైన నిందితుడికి స్థానిక ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి సుభాన్ 15 నెలల జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. ఏపీపీ కృష్ణారెడ్డి, డిఎస్పి మహేంద్ర, సిఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాల మేరకు.. రాయచోటికి చెందిన మహబూబ్ బాష తన లారీని 2021లో నిర్లక్ష్యంగా నడిపి, మదనపల్లికి చెందిన శ్రీహరి, తరుణ్, ధనుష్‌లు వెళుతున్న బైక్‌ను ఢీకొన్నాడు. దీంతో శ్రీహరి మృతి చెందడంతో కేసు నమోదు చేసిన అప్పటి తాలూకా పోలీసులు మహబూబ్ బాషాను అరెస్టు చేశారు. కేసు పూర్వాపరాలను విచారించిన పిదప నేరం రుజువు కావడంతో నిందితుడికి న్యాయమూర్తి 15నెలల జైలు శిక్ష 1500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### ప్రాణ, ఆస్తి నష్టాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ ఆదేశం



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** బంగాళాఖాతంలోని తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడనున్న నేపథ్యంలో రాయలసీమలో.. ముఖ్యంగా సత్య సాయి జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నట్లు ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసిందని... ఇందుకు సంబంధించి అధికారులందరూ 24/7 ప్రకారం అప్రమత్తతతో ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో... మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనల మేరకు తీసుకోవాల్సిన ముందస్తు ఏర్పాట్లపై రెవిన్యూ మరియు ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అల్పపీడన ద్రోణి ప్రభావంతో అధికంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లాలలో తగిన ప్రణాళికలతో ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేసుకోవాలన్నారు. వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ, పశు, ఆస్తి నష్టాలు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైనచోట ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రయాణాలను వాయిదా వేసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నప్పుడు చెట్ల కింద, భారీ హోర్డింగ్స్ కింద, పాడైపోయిన పాత భవనాలలో, పాడుబడిన పాఠశాలలలో ఉండరాదన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతలపై దృష్టి పెట్టి అక్కడ ప్రజలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కలిగించాలన్నారు. ప్రజలు పొంగిపొర్లె వాగులు, రోడ్లు దాటే ప్రయత్నం చేయకుండా చూడాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పాడి రైతులు అనుబంధ శాఖల అధికారుల సూచనలు, ముందస్తు హెచ్చరికలను పాటిస్తూ ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టాలు లేకుండా జిల్లా యంత్రాంగంతో సహకరించే విధంగా గ్రూపులలో మెసేజ్ పంపాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సదాప్రమత్తంగా ఉండాలని... ఎక్కడైనా వాగులు వంకలు, నదులు, గట్లు తెగే ప్రమాదం ఉంటే ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. తాత్కాలిక మరమ్మత్తులు ఏవైనా ఉంటే అందుబాటులో ఉన్న నిధుల మేరకు పనులు చేపట్టాలని సూచించారు. అవసరమైనచోట తాత్కాలికంగా రెస్టోరేషన్, డిసిల్టేషన్ పనులను చేపట్టాలని సూచించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు కల్వర్టులు, బిడ్జిలు, రహదారులు ముందుగానే పరిశీలించి ఎక్కడైనా తెగిపోయే అవకాశం ఉంటే అక్కడ తగు చర్యలు తీసుకోవాలి. మున్సిపాలిటీలలో లో లైన్ ఏరియాలో ఏవైనా ఉంటే.. అక్కడి డ్రైనేజీలలో నీరు బ్లాక్ అయ్యే ప్రదేశాలను గుర్తించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనల మేరకు ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని డిఆర్ఓ కు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.

**కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్**

ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ సూచనల మేరకు... జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టరేట్ నందు 24/7 ప్రకారం పని చేసేలా 08555-289039 నంబరు తో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వర్షాలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ రూమ్ కు తెలియజేయవచ్చునని పేర్కొన్నారు, ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి పట్టణంలో రచ్చబండ కార్యక్రమం





**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** గుత్తి పట్టణం కెఎం ఫంక్షన్ హాల్‌లో వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గ సమన్వయ కర్త వైబివెంకటరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా ఎన్నికల అబ్జ ర్వార్ బోయ తిప్పేస్వామి, గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ సమన్వయకర్త వై వెంకటరామి రెడ్డి గుత్తి పట్ట ణంలో రచ్చబండ కార్యక్ర మానికి హాజరై అక్కడ ఏర్పాటు చేసినటువంటి రచ్చబండ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవే టీకరణను వ్యతిరేకిస్తూ కోటిసంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరి గిందని ఈ యొక్క కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ పాల్గొ ని మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణ గురించి ప్రజలలో చైత న్యం తెచ్చే విధంగా తీసుకు వెళ్లాలని అలానే ప్రజాసంఘాలు కూడా కలుపుకొని ప్రతి నియోజకవర్గంలో 50 నుండి 60వేల వరకు సంతకాలు సేకరించాలని అనం తరం రాష్ట్రంలో కోటి సంతకాలు పూర్తయిన తరువాత మన రాష్ట్ర మాజీ ముఖ్యమం త్రివర్యులు వైయస్ జగన్మో హన్‌రెడ్డితోపాటు పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు నియోజకవర్గం సమన్వ యకర్తలతో కలిసి గవర్నర్ గారికి సమర్పించడం జరుగు తుందని తెలియజేశారు,అ లానే వైస్సార్సీపీ పార్టీ గ్రామ, వార్డు కమిటీలు ఏర్పాటు చేసి ప్రజా పోరాటం ముందు వరుసలో ఉండాలి అన్ని వక్తలు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుత్తి పట్టణం మండల కన్వీనర్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి మాజీ పట్టణం మండల కన్వీనర్లు నియోజకవర్గ పట్టణ మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, వివిధ వైయస్సార్సీపి పార్టీ అనుబంధ సంఘాల నాయకులు వైఎస్ఆర్సీపీ మహిళా నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచులు, ఎంపిటీసీలు మాజీ ప్రజా ప్రతినిధులు వైయస్సార్సీపి గుత్తి పట్టణ మండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు వార్డ్ ఇన్చార్జులు వైయస్సార్ పార్టీ సోషల్ మీడియా సైనికులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, వైవిఆర్ అన్న అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఎక్సైజ్ కానిస్టేబుల్‌పై నాటుసారా తయారీదారుల దాడి

### తలకు తీవ్రగాయం - అల్లిపూర్ తండాలో జరిగిన ఈ సంఘటనపై ఆరా తీసిన డీఎస్పీ శివన్నారాయణ



**శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** శ్రీ సత్య సాయి జిల్లా కదిరి మండలం అలిపూర్ తండాలో నాటు సార తయారీదారులు ఒకసారిగా రెచ్చిపోయారు. సాధారణంగా కదిరి ప్రాంతంలోని తండాలలో నాటు సారా తయారు చేస్తున్నారనే సమాచారం రావడంతో అనంతపురం జిల్లా కేంద్రం నుంచి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు తనిఖీలు నిర్వహించడం సర్వసాధారణం. అందులో భాగంగా బుధవారం కదిరి ప్రాంతంలోని కొన్ని తాండాలతోపాటు అల్లిపూర్ తాండ గ్రామంలో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన మేరకు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా కేంద్రం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సునంద ఆధ్వర్యంలో సిబ్బంది కదిరి మండలంలోని తాండాలతో పాటు అల్లిపూర్ తండాలో కూడా ముమ్మర తనిఖీలు చేపట్టారు. అందులోభాగంగా తండాలో నాటుసార తయారు చేస్తున్నారని గ్రామస్తులను విచారిస్తున్న సమయంలో తండాలోని కొందరు ఇన్ఫోసిమెంట్ పోలీసులపై దాడికి దిగారు విచారిస్తున్న సమయంలోనే దాడికి దిగడంతో ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు కూడా ఏం చేయాలో దిక్కుతోచక స్థానిక పోలీసు లకు వెంటనే సమాచారం ఇచ్చారు. తాండవాసులు జరిపిన దాడిలో అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కానిస్టేబుల్ వెంకట్ నారాయణ తలకు తీవ్రగాయం అయింది. వెంటనే చికిత్స నిమిత్తం వెంకటనారాయణను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన జరిగిన వెంటనే కదిరి రూరల్ అప్గ్రేడ్ సిఐ నిరంజన్ రెడ్డి, కదిరి ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి లు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై విచారించారు. ఉన్న విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే డిఎస్పి శివన్నారాయణ స్వామి కూడా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని తండా వాసుల దాడిలో గాయపడిన వెంకటనారాయణ అనే కానిస్టేబుల్ తో పూర్తి సమాచారాన్ని కనుక్కొని పూర్తి వివరాలపై ఆరా తీశారు. అధికారులపై ఇటువంటి దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి శివన్నారాయణ స్వామి హెచ్చరికలు జారీ చేశారు. బాధితుడు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కానిస్టేబుల్ వెంకటనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అల్లిపూర్ తండా కు చెందిన వెంకటేష్ నాయక్, రమణమ్మ తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.


# మలసముద్రంలో జీఎస్టీపై అవగాహన



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ డోర్ టూ డోర్ కార్యక్రమం బుధవారం టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో గోరంట్ల మండలం లోని మల సముద్రం గ్రామం లో డోర్ టూ డోర్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు, ఈకార్యక్రమంలో అధికారులు సర్పంచ్ సువర్ణ అశ్వర్థ రెడ్డి, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, సహకార సంఘం చైర్మన్ రవి మోహన్, మాజీ సర్పంచ్ నరేష్, మండల టీడీపీ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్,నరేంద్ర రాయల్,లక్ష్మీ నరసు, కురుబ మహేంద్ర, కార్తీక్‌తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పక్కా మాస్ బీట్‌తో 'సూపర్ డూపర్' సాంగ్

'మాస్ జాతర' చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన 'తు మేరా లవర్', 'ఓలే ఓలే', 'హుడియో హుడియో' పాటలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకొని, సామాజిక మాధ్యమాల్లో ఉర్రూతలూగించాయి. తాజాగా చిత్ర బృందం నాలుగో గీతంగా ఉత్సాహభరితమైన మాస్ పాట 'సూపర్ డూపర్'ను విడుదల చేసింది. రవితేజ మాస్‌కి, శ్రీలీల ఎనర్జీకి తగ్గట్టుగా స్వరపరిచిన ఈ ట్యూన్ అందరినీ కట్టిపడేస్తోంది. 'ఈ చిత్రాన్ని, ఆల్బమ్‌ని మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేలా ఈ 'సూపర్ డూపర్' గీతముంది. రెండు ఉత్సాహభరితమైన పాటలు, ఓ మంచి మెలోడీతో ఇప్పటికే 'మాస్ జాతర' ఆల్బమ్ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. మునుపటి మాస్ మహారాజా రవితేజను



గుర్తుచేసేలా, ఆయనకు మాత్రమే సాధ్యమయ్యే స్వాగ్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీలీల తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మరోసారి తెరపై వెలుగులు వెదజల్లారు. ఈ గీతాన్ని సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో అద్భుతంగా స్వరపరిచారు. భీమ్స్ సిసిరోలియోతో కలిసి రోహిణి సోరట్ ఆలపించడం ఈ పాటకు మరింత హుషారుని తీసుకొని వచ్చింది. గీత రచయిత సురేష్ గంగుల అందరూ పాడుకునేలా ఉల్లాసభరితమైన సాహిత్యాన్ని అందించి ఆకట్టుకున్నారు' అని చిత్ర యూనిట్ తెలిపింది. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రం ఈనెల 31న విడుదల కానుంది.

# రష్మిక 'థామా'.. మొదటి రోజు కలెక్షన్స్ ఎంతంటే!



రష్మిక, ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రల్లో ఆదిత్య సర్పోదర్ రూపొందించిన చిత్రం 'థామా'. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మంచి ఆదరణను సొంతం చేసుకుంది. దీంతో దీని మొదటి రోజు కలెక్షన్స్‌పై ఆసక్తి నెలకొంది. తొలిరోజు వసూళ్లను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా మొదటిరోజు రూ.25.11 కోట్లు వసూలుచేసినట్లు తెలిపింది.

హిందీ, తెలుగు భాషల్లో ఈ సినిమా ఒకేసారి విడుదలైన విషయం తెలిసిందే. ఈ హారర్ కామెడీ ఫిల్మ్ తొలిరోజు రూ.25.11కోట్లు వసూలు చేసిందని.. ఇది బాక్సాఫీస్ ధమాకా విజయమని నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్ తెలిపింది. ఆయుష్మాన్ ఖురానా కెరీర్‌లో మొదటిరోజు ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన తొలి చిత్రం ఇదేనని పేర్కొంది.

కథేంటంటే..: అలోక్ గోయల్ (ఆయుష్మాన్ ఖురానా) ఓ జర్నలిస్ట్. ఒకరోజు మిత్రులతో కలిసి ఓ పర్వత ప్రాంతానికి న్యూస్ కవరేజ్‌కి వెళ్తాడు. అక్కడ అతనిపై ఓ ఎలుగుబంటి దాడి చేయగా.. తడ్కా (రష్మిక) తనని కాపాడుతుంది. ఆమె బేతాళ జాతికి చెందిన యువతి. మనుషుల రక్తాన్ని తాగే అలవాటున్న వాళ్లకు.. ఎన్నో అతీత శక్తులుంటాయి. ఈ జాతికి నాయకుడు థామాగా పిలిచే యక్షాసన్ (నవాజుద్దీన్ సిద్ధిఖీ). అతను చేసిన ఓ తప్పు కారణంగా బేతాళ జాతి అతడిని ఎన్నో దశాబ్దాలుగా ఓ గుహలో బందీగా ఉంచుతుంది. అలాంటి బేతాళ సామ్రాజ్యంలోకి అలోక్ వచ్చాడని తెలిసి.. ఆ జాతి వాళ్లు అతడిని శిక్షించే ప్రయత్నం చేయగా.. తడ్కా తప్పిస్తుంది. ఈ క్రమంలోనే అతనిపై ప్రేమతో తన జాతిని విడిచి జనజీవనంలోకి వస్తుంది. మరి ఆ తర్వాత వీళ్ల ప్రేమ ప్రయాణం ఎన్ని మలుపులు సాగింది? అలోక్‌కు తడ్కా ఓ బేతాళిని అని ఎప్పుడు తెలిసింది? ఈ కథకు 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' చిత్రాలతో ఉన్న లింకేంటి? అన్నది మిగిలిన కథ.

# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'

శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పై రెండవ ప్రాజెక్టుగా సుధీర్ శ్రీరామ్ రచన దర్శకత్వంలో శివాజీ, లయ జంటగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. బాల నటుడు రోహన్, అలీ, ధనరాజ్, రఘుబాబు, 30 ఇయర్స్ పృధ్వీ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ చిత్రానికి 'సాంప్రదాయని సుప్పిని సుద్దపూసని' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. 90 వెబ్ సిరీస్‌లో శివాజీ, రోహన్ మధ్య వచ్చే ఈ బీజీఎం వైరల్ అయ్యింది. ఈ చిత్రంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీరామ్‌గా శివాజీ కనిపించనున్నారు.

టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శివాజీ, లయ సీరియస్‌గా నడుస్తూ ముందుకు వస్తుండగా రోహన్ సెల్ఫీ తీసుకుంటూ కనిపించడం అందర్నీ అలరిస్తోంది. చిత్తూరు బ్యాక్‌డ్రాప్‌లో జరిగే కథలో ఒక క్రైమ్ ఎలిమెంట్ కూడా ఉన్నట్లు మోషన్ పోస్టర్‌లో ఉండటం విశేషం. ఈ చిత్రానికి నిర్మాత : శివాజీ సొంటినేని, రచన %-% దర్శకత్వం : సుధీర్ శ్రీరామ్, సంగీత దర్శకుడు : రంజిన్ రాజ్, ఎడిటర్ : బాలు మనోజ్.డి, కెమెరామెన్ : రిత్విక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ప్రసాద్ లింగం, ధీరజ్.పి.





# రెండు బిగ్ మ్యాచ్‌లపై టీమ్‌ఇండియా 'గురి'వారం!

**గురువారం.. ప్రతి వారంలో వచ్చే రోజే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. ఇది భారత క్రికెట్ అభిమానులకు అత్యంత కీలకమైన రోజు. చావోరేవోలాంటి రెండు మ్యాచులపై గురి పెట్టాల్సిన రోజు. ఎందుకు ఇంత ఉపోద్ఘాతం అంటారా? అయితే, ఆ రెండు మ్యాచులు ఏంటి? ఎందుకు అంత కీలకమో ఓ లుక్కేద్దామా మరి..**



ఓడితే సిరీస్‌తోపాటు..

ప్రస్తుతం భారత పురుషుల క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. తొలుత మూడు వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగింది. ఇప్పటికే పెర్త్ వేదికగా జరిగిన మొదటి పోరులో టీమ్‌ఇండియా ఓడింది. ఇక సిరీస్‌ను కోల్పోకుండా సజీవంగా ఉంచుకోవాలంటే రెండో మ్యాచ్‌లో గెలవడం అత్యంత కీలకం. కేవలం సిరీస్ గురించి మాత్రమే కాకుండా.. ఇద్దరు స్టార్ ప్లేయర్ల ఆటతీరుపైనా అభిమానులు, విమర్శకులు దృష్టి సారించే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే తొలి మ్యాచ్‌లో ఆ ఇద్దరు ఘోరంగా విఫలమయ్యారు. ఇక రెండో మ్యాచ్‌లో ఎలా ఆడతారో చూడాలి. ఇంకా అర్థం కాలేదా? ఆ ఇద్దరు ప్లేయర్లు ఎవరో తెలుసా? మన స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో ఆడిన తొలి వన్డే కూడా ఇదే. ఈ మ్యాచ్‌లో విరాట్ డకౌట్ కాగా.. రోహిత్ 8 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. మరోవైపు రెండో వన్డేలో రోహిత్ శర్మను రిప్లేస్ చేస్తారనే వార్తలూ వస్తున్నాయి. యశస్వి జైస్వాల్‌తో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఎక్కువ సమయం మాట్లాడటమే దానికి కారణమంటూ తెలుస్తోంది. అయితే, అతడిని పక్కన పెట్టే అవకాశాలు చాలా తక్కువేనని భారత బ్యాటింగ్ కోచ్ వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. ఒక్క మ్యాచ్‌తోనే సీనియర్ల ప్రదర్శనను అంచనా వేయడమూ కరెక్ట్ కాదు. అయితే, తుది జట్టులో కుల్‌దీప్ యాదవ్‌కు చోటు కల్పించాలనేవారూ లేకపోలేదు. మరి ఎవరిని తప్పిస్తారనేది ఆసక్తికరమే.

**అడిలైడ్ వేదికగా ఉదయం 9 గంటలకు భారత్ - ఆసీస్ మ్యాచ్ ప్రారంభం**

**స్టార్ స్పోర్ట్స్, హాట్‌స్టార్ ఓటీటీలో ప్రత్యక్ష ప్రసారం**

**భారత్ తుది జట్టు (అంచనా):** రోహిత్ శర్మ/యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, సుందర్/కుల్‌దీప్, నితీశ్ కుమార్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, సిరాజ్

అసలు ప్రమాదం ఇదే..

మెన్స్ క్రికెట్‌లో రేపటి మ్యాచ్‌ను ఓడినా పెద్ద నష్టమేం ఉండదు. కాకపోతే ఓ సిరీస్‌ను కోల్పోవాల్సి ఉంటుంది. అదే మహిళల క్రికెట్‌లో మాత్రం 'ట్రోఫీ' దక్కే ఛాన్స్‌ను మిస్ చేసుకున్నట్లే అవుతుంది. ఎందుకంటే సెమీస్‌కు చేరుకోవాలంటే ఇక్కడ్నుంచి మిగిలిన రెండు మ్యాచులూ భారత మహిళా జట్టుకు గెలవడం అత్యంత కీలకం. టాప్ - 4లో స్థానం కోసం న్యూజిలాండ్ కూడా ఈ రేసులో ఉంది. గురువారం రోజున కివీస్‌తోనే టీమ్‌ఇండియా తలపడాల్సి ఉంది. ఇందులో గెలిస్తే పెద్దగా ఇబ్బందుల్లేకుండానే సెమీస్‌కు భారత్ చేరుకుంటుంది. చివరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించడం పెద్ద కష్టమేం కాదు. ఇప్పటికే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ సెమీస్‌కు అర్హత సాధించాయి. ప్రస్తుతం భారత్ (5 మ్యాచుల్లో 4 పాయింట్లు), న్యూజిలాండ్ (5 మ్యాచుల్లో 4 పాయింట్లు), శ్రీలంక (6 మ్యాచుల్లో 4 పాయింట్లు) నాలుగో బెర్తు కోసం పోటీపడుతున్నాయి. బంగ్లా, పాక్ ఇప్పటికే ఎలిమినేట్ అయిపోయాయి. ఒకవేళ న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైనా.. భారత్ తన చివరి మ్యాచ్‌లో బంగ్లాను ఓడిస్తే చాలు సెమీస్‌కు చేరుతుంది. మరోవైపు కివీస్ చివరి పోరు ఇంగ్లాండ్‌తో ఉంది. ఆ జట్టును ఓడించడం అంత సులువేం కాదు.

నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా భారత్ - న్యూజిలాండ్ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం

**స్టార్‌స్పోర్ట్స్ ఛానళ్లు, హాట్‌స్టార్ ఓటీటీల్లో ప్రత్యక్ష ప్రసారం**


భారత తుది జట్టు (అంచనా): ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, రిచా ఘోష్, అమన్‌జోత్ కౌర్, స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్

## రో - కో విఫలం.. అదంతా వాతావరణం వల్లే: బ్యాటింగ్ కోచ్

భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విఫలం కావడం అభిమానులను నిరాశకు గురి చేసింది. కనీసం రెండంకెల స్కోరు కూడా చేయలేదు. దీంతో వీరిపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. అయితే, వారి ఆట తీరుపై వాతావరణం ప్రభావం చూపించిందని టీమ్‌ఇండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ వెల్లడించాడు. ఒక్క మ్యాచ్‌లో రాణించలేకపోయినంత మాత్రాన ఆందోళన పడక్కర్లేదని తెలిపాడు. రోహిత్, విరాట్‌కు ఎంతో అనుభవం ఉందని పేర్కొన్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌కు దూరమైనట్లు వస్తున్న వార్తలను కొట్టిపడేశాడు. "రోహిత్ - విరాట్ కోహ్లీ విషయంలో ఎలాంటి ఆందోళన లేదు. వారు ఆటకు దూరమయ్యారని అనుకోవడం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఐపీఎల్‌లో ఆడారు. ఇప్పుడు అత్యుత్తమంగా సన్నద్ధమయ్యారు. అయితే, తొలి వన్డేకు వర్షం పలుమార్లు ఆటంకం కలిగించింది. వాతావరణం వల్ల ఆటపై ఏకాగ్రత కోల్పోయే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ ఆసీస్ కూడా తొలుత బ్యాటింగ్ చేయాల్సివచ్చినా ఇలాంటి పరిస్థితులు ఉంటాయి. ఇన్నింగ్స్‌కు నాలుగైదు సార్లు అంతరాయం కలిగింది. సీనియర్ ప్లేయర్లకు గొప్ప అనుభవం ఉంది. ఆస్ట్రేలియాకు రాకముందు మంచిగా ప్రాక్టీస్ చేశారు. ఇప్పుడు ఒక్క మ్యాచ్‌లో సరిగా ఆడనంత మాత్రాన జడ్జ్ చేయాల్సిన అవసరం లేదు. ఫిట్‌నెస్ విషయంలోనూ ఏ ఇబ్బంది లేదు. మంచి లయలోనే ఉన్నారు. నెట్స్‌లోనూ బాగా సాధన చేశారు. తప్పకుండా రెండో వన్డేలో అదరగొట్టేస్తారని భావిస్తున్నా" అని సితాన్షు వెల్లడించాడు. పిచ్ పాత్ర కూడా కీలకమే: రవిశాస్త్రి "రోహిత్, విరాట్ కోహ్లీ ఏడు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చారు. పెర్త్ పిచ్ బౌలింగ్‌కు అనుకూలం. వర్షం పడటంతో బ్యాటర్లకు ఏమాత్రం స్వేచ్ఛ దొరకలేదు. ఆస్ట్రేలియా టాస్ నెగ్గడం కూడా ఆ జట్టుకు కలిసొచ్చింది. అడిలైడ్‌లో పరిస్థితులు కాస్త భిన్నంగా ఉండొచ్చు" అని భారత మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు.

## యశస్వి జైస్వాల్.. ఆల్‌రౌండర్ లోడింగ్..!

దూకుడుకు పెట్టింది పేరు యశస్వి జైస్వాల్. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఓపెనర్‌గా అతడు ఇప్పటికే తనదైన ముద్ర వేశాడు. కానీ వన్డే క్రికెట్‌లో మాత్రం సెలక్టర్ల దృష్టిని ఆకట్టుకోలేకపోతున్నాడు. అతడికి ఈ ఫార్మాట్లో రోహిత్ శర్మ రూపంలో పోటీ ఉంది. జైస్వాల్ ఫిబ్రవరిలో ఇంగ్లాండ్‌పై టీమ్‌ఇండియా తరపున వన్డే ఆడాడు. ఈ ఫార్మాట్లో అదే అతనికి తొలి మ్యాచ్. అయితే ఈ మ్యాచ్ తర్వాత నుంచి అతడు మళ్లీ వన్డే క్రికెట్ ఆడలేదు. ప్రస్తుతం టీమ్‌ఇండియా ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. జైస్వాల్ స్క్వాడ్‌లో ఉన్నప్పటికీ.. మొదటి వన్డేలో తుది జట్టులో స్థానం సంపాదించుకోలేకపోయాడు. అయితే.. రెండో మ్యాచ్‌కు ముందు జైస్వాల్ అడిలైడ్‌లో నెట్స్‌లో తీవ్రంగా బ్యాటింగ్ కసరత్తు చేస్తూ కనిపించాడు.



**ప్రాక్టీస్.. ప్రాక్టీస్.. ప్రాక్టీస్..**

అయితే అతడు కేవలం బ్యాటర్‌గానే కాకుండా బంతితోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటున్నాడు. లెగ్‌స్పిన్ బౌలింగ్ వేయగల తన నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటున్నాడు. జట్టుకు అవసరమైనప్పుడు తాను బౌలర్‌గానూ సేవలందిస్తానని సెలక్టర్లకు మెసేజ్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. దీంతో అతడు త్వరలోనే వన్డే ఫార్మాట్లో కూడా బ్యాట్ పట్టే అవకాశముందని పలువురు క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రెండో వన్డే మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జైస్వాల్ ప్రాక్టీస్ గురించి టీమ్‌ఇండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ ధ్రువీకరించాడు. నెట్స్‌లో అతడు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు వివరించాడు. అలాగే జైస్వాల్ బౌలింగ్ ప్రాక్టీస్ గురించి కూడా సితాన్షు కోటక్ వెల్లడించాడు. ఇటీవల ఓ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా జైస్వాల్ నెట్స్‌లో లెగ్‌స్పిన్ బంతులు విసురుతూ ప్రాక్టీస్ చేశాడని పేర్కొన్నాడు. 'అతడు కేవలం బ్యాటర్‌గానే కాకుండా, బౌలర్‌గానూ రాణించాలనుకుంటున్నాడు. ఇది నిజంగా టీమ్‌ఇండియాకు శుభపరిణామమే' అని సితాన్షు కోటక్ ఆశాభావం వ్యక్తం చేశాడు. జైస్వాల్.. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లోనూ కాసేపు బౌలింగ్ వేశాడు.

**అదే జరిగితే..**

బ్యాట్‌తో మెరుపులు మెరిపించే జైస్వాల్.. బంతితోనూ మాయ చేస్తే.. అతడు ఆల్‌రౌండర్‌గా అన్ని ఫార్మాట్లలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోగలుగుతాడు! ప్రస్తుతమున్న పోటీలో కేవలం బ్యాటర్‌గా రాణిస్తేనే సరిపోదని, ఆల్‌రౌండర్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని జైస్వాల్ ముందుగానే గ్రహించి.. ఆ దిశగా ప్రాక్టీస్ ముమ్మరం చేశాడు. అంటే రాబోయే రోజుల్లో జైస్వాల్ నుంచి మనం గింగిరాలు తిరిగే బంతుల్ని చూడొచ్చన్నమాట!

# కల్తీ ఫుడ్‌పై

# కంట్రోల్ ఎక్కడ..?

## రంగుల ఆహారంతో జబ్బున పడుతున్న ప్రజలు



## కల్తీ నియంత్రణ చేయలేక ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు..!

**అనంతపురం క్రైమ్, సూర్య వాస్తవం, అక్టోబర్ 21:** పండుగ రోజుల్లో పిండివంటలు, స్వీట్లు, కారా కొనడం ఆనవాయితీ. ఇంట్లో చేసుకోలేని వారు, ఓపిక లేని వారు బయట కొనడం సాధారణం. ఈ మధ్య కల్తీ ఆహార పదార్థాలు సాధారణం అయిపోయింది. నగరాలు, జనసందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తినుబండరాలు అమ్మేవారు అధిక మోతాదులో రంగులు అద్దుతున్నారు. ఎర్రటి గోబీ మంచూరియా, జాంగ్రీ జిలేబి ఆకుపచ్చని మిల్క్ కోవా, పేగులు చికెన్ వేస్ట్ తో కలిపిన కార్న్ పౌడర్ తో రంగులద్ది చేసిన చికెన్ పకోడీ, రంగు రంగుల ఐస్క్రీమ్ సర్వాంతర్యామిగా ఉన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు చోద్యం చూస్తున్నారు. కల్తీ ఆహారాలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది, కల్తీ ఆహారం వల్ల దీర్ఘకాలంలో మధుమేహం, అధిక రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. జీర్ణకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు దారితీస్తుంది. రోడ్డు పక్కన ఆహారాలు సాధ్యమైనంత వరకూ తినకపోవడమే మంచిది.దేశంలో రోజు రోజుకు ఆహార కల్తీ ఎక్కువ అయిపోతుంది. ఏది కొనాలి అన్న.. తినాలి అన్న భయపడే రోజులు వచ్చాయి. వారి వ్యాపారం పెంచుకోవాలిఅని ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు. దీంతో వారి వ్యాపారమే కాదు ఆస్పత్రులు కూడా నిండిపోతున్నాయి. డాక్టర్లకు కూడా ఈ ఆహార కల్తీ బాగా కలిసొస్తుంది అనే చెప్పాలి. టీ, కాఫీ, పాలు, పిండి, నూనెలు, మాంసం, కంది పప్పు, మిరియాలు, జీలకర్ర, బియ్యం ఇలా నిత్యం వినియోగించుకునే అన్ని పదార్థాలు కాదేది కల్తీకి అనర్హం అన్నట్టుంది పరిస్థితి. కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు సరుకులు కల్తీ చేస్తుండడం, వినియోగదారుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతీస్తోంది. నకిలీ వస్తువులను నియంత్రించాల్సిన విభాగాలు బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతూ ఆహార పదార్థాలపై పన్నుల రూపంలో వసూలు చేస్తున్న మొత్తంలో నామ మాత్రపు సొమ్ము నైనా కల్తీ నియంత్రణ, నిరోధానికి ఖర్చు పెట్టడం లేదన్న ఆరోపణలున్నాయి. నకిలీ సరకులపై న్యాయ స్థానాలు స్వయంగా కేసుల్ని స్వీకరించి, మొట్టికాయలు వేసినా, అధికార యంత్రాంగం మందగమనం వీడలేదు. కల్తీ వస్తువులను విక్రయించే వారిపై దాడులు తూతూ మంత్రమే అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వినియోగదారులు కూడా కల్తీ ఆహార వస్తువులేవీ, అసలువేవో తెలుసుకోవడం అవసరం. ఇందుకు 'భారతీయ ఆహార పరిరక్షణ, నాణ్యత ప్రమాణాల సంస్థ' కొన్ని చిట్కాలు సూచిస్తోంది. త్వరగా కల్తీని గుర్తించే పరీక్ష (డీ.ఏ.ఆర్.టి) పేరున వీటిని కరదీపిక పొందుపరిచింది. ఈ మధ్యకాలంలో చికెన్ లాలి పాప్, పకోడీ లో చికెన్ వేస్ట్ అయిన కాళ్ళు, స్కిన్, ప్రేగులు కలపడం సాధారణం. హై వే దాబా లో మాంసంలో కుళ్ళినవి పెడుతున్నారని, చికెన్ బిర్యానీ బదులు కుక్క బిర్యానీ పెడుతున్నారని ఇలా చాల వార్తలు చదువుతూనే ఉన్నాం. ఒక్క మాంసమే కాదు బయట చేసే ఫాస్ట్ ఫుడ్స్ అన్నింటిలో ఆహార కల్తీ ఉంటుంది. అన్ని కూడా ఆహారంలో కల్తీ అవుతూనే ఉంటున్నాయి. పరిమితికి మించి రంగులు వాడకం ఎక్కువగా ఉంటున్నది. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ కాఫీ టీ స్టాల్స్ లో సింథటిక్ పాలు వినియోగం ఎక్కువగా ఉంటున్నది. ఇక ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లలో కల్తీ నూనెలు ఎక్కువగా వినియోగిస్తున్నారు. పానీ పూరి చేసే ఇళ్లల్లో పందులు కూడా నివసించవు. ఫ్రూట్ సలాడ్, ఐస్ క్రీమ్, ఐస్, నూడుల్స్ తయారు చేసే ప్రదేశాలలో శుచి శుభ్రత పాటించక అవి తిన్న వారు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్లు ప్రతి రోజు తనిఖీ చేయాలి, తయారీ కేంద్రాలను పరిశీలించాలి, ఎక్కువ మోతాదులో రంగుల వాడకాన్ని , కల్తీ పాల వాడకాన్ని నియంత్రించి తగిన చర్యలు తీసుకోవాలి. మన చేతిలో లేని పరిష్కారాల విషయానికి వస్తే రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి లేకపోతే వ్యవసాయం చేసే సంఖ్య తగ్గి, కల్తీ ఇంకా పెరుగుతుంది, అలాగే రేట్లు ఇంకా ఇంకా పెరుగుతాయి. కల్తీ మీద ప్రచారం విస్తృతంగా పెరగాలి. వాటి వల్ల కీడు ప్రజలకు తెలియజేయాలి. ఫెర్టిలైజర్స్ వాడకం, కాన్సర్ కారణం అనే విషయాన్ని కూడా తెలియజేయాలి. ఆరోగ్య తనిఖీ అధికారులు సంఖ్య పెరగాలి, వారి అధికారాలు పెరగాలి, కఠిన శిక్ష పడాలి. అలాగే ప్రభుత్వం సేంద్రియ ఆహారాన్ని చౌకగా ఉండేట్లు చూడాలి మంచి ఆహార అలవాట్లు, ఆరోగ్య అలవాట్లు వాటి వల్ల లాభాలు చెప్పి ప్రోత్సహించాలి, అప్పుడు ప్రజలు సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి పెరుగుతుంది, రేట్లు తగ్గుతాయి. ఇండ్లలో, డాబాల మీద, పెరటి తోటల పెంపకాన్ని, ఆర్గానిక్ కూరగాయలు పండ్లు పెంచుకోవాలి. బియ్యం, పప్పులు, ఉప్పు, చింతపండు సంవత్సరంలో రెండు సార్లు పెద్ద మొత్తంలో కొంటే కల్తీ బారి నుండి తప్పించుకోవచ్చు , నిలవ చేసుకోవడం కష్టంగా భావించి వాటికి చీమల మందు, లక్ష్మణ రేఖలు ప్రయోగించి కలుషితం చేస్తున్నారనీ మేధావులు ప్రజా సైన్స్ వేదిక అధ్యక్షులు డా. ముచ్చుకోట సురేష్ బాబు తెలిపారు.

> కల్తీకి కాదేది అనర్హం.. అన్నట్టుంది ప్రస్తుత పరిస్థితి. ఏది మంచిదో.. ఏది చెడ్డదో తెలియని దుస్థితి. ప్రజలు బయట పదార్థాలు కొని ఇంటికి అనారోగ్యాన్ని తెచ్చుకుంటున్నారు.. అనంతపురం నగరంలో పూటకో రెస్టారెంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పలురకాల మాంసాహార ఐటమ్స్‌తో ఆహార ప్రియులను నట్టేట ముంచుతున్నాయనీ బయట టాక్.. కల్తీ ఆహారం రాజ్యమేలుతోందనీ.. దీనివల్ల ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందన్న ఆరోపణలూ లేకపోలేదు. నగరంలో గల్లీ గల్లీకి స్ట్రీట్ ఫుడ్స్ సెంటర్లు, భోజనం, టిఫిన్ హెూటల్స్ అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ అనుమతులు మాత్రం పరిమితంగా ఉన్నాయనీ భోగట్టా.. ఆహార పదార్థాలు విక్రయించే రెస్టారెంట్లకు, భోజన హెూటళ్లకు, దాబాలకు, కర్రీ పాయింట్‌లకు రిజిస్ట్రేషన్‌తోపాటు ఆహార భద్రత అధికారి నుంచి లైసెన్స్ పొందాలి .. మరి ఇంతకు అధికారుల నుంచి అనుమతులు ఉన్నాయా...?






## ఘనంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జన్మదిన వేడుకలు

**నాయుడుపేట, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ జన్మదిన వేడుకలు బుధ వారం నాయుడుపేట, సూళ్లూరుపేట పట్టణాల్లో ఘనంగా నిర్వహించారు. నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ రఫీ, ఏఎంసీ చైర్మన్ సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి,కరింబాయి చెంచయ్య, కుబేరుమణి,కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య, చెందేటి సుజాత,తుపాకుల కన్నమ్మ, పలుకూరు ముత్యాలయ్య, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, పలువురు అధికారులు నాయకులు ఎమ్మెల్యే



డాక్టర్ నెలవల విజయశ్రీ కి శాలువాలు కప్పి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.






## గుత్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ జగదీశ్




**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** గుత్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ బుధవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి ఇన్ స్పెక్టర్ రామారావు,ఎస్ఐ సురేష్ బాబు సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. అ నంతరం ఎస్పీ జగదీశ్ ఇన్‌స్పెక్టర్ ఛాంబర్‌లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. పోలీసు అమరవీ రుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ చౌదరి పట్ల తాడిపత్రి మున్సిప ల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై పాత్రికేయులు ప్రశ్నించగా, ఎస్పీ జగదీశ్ స్పందిస్తూ,పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంలో, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులను స్మరించాల్సిన సమయంలో, ఒక ప్రజా ప్రతినిధి పోలీస్ అధికారిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి బెదిరింపు ధోరణిలో మాట్లాడటం చాలా బాధాకరం. ఆయనపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. తదుపరి గుత్తి అర్బన్ పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని కూడా తనిఖీ చేసిన ఎస్పీ, రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, గతంతో పోలిస్తే ప్రస్తుతం జిల్లాలో క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గింది. గుత్తిలో పోలీస్ శాఖకు చెందిన స్థలాలను వాణిజ్యపరంగా వినియోగించే ప్రణాళిక ఉన్నది. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలతో కలిసి ఇప్పటికే బ్లాక్ స్పాట్‌లను గుర్తించాం. అవసరమైన చర్యలు తీసుకుని పరిష్కారాన్ని చూపుతాం అని తెలిపారు. పోలీసులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనవకుండా, నిర్భయంగా విధులు నిర్వర్తించాలని సూచిస్తూ, ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలతో సమన్వయంతో చర్యలు చేపడతామని ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ రామారావు, ఎస్ఐలు సురేష్‌బాబు, నాగప్ప, ఏఎస్ఐలు నాగమాణిక్యం, రామాంజనేయులు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరం



**కదిరి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎర్రగుంట్ల పల్లి పరిధిలోని కదిరి ఎస్ టి ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల వెనుక భాగాన ఉన్న పాఠశాల ఆవరణములో ఉన్న పిచ్చి మొలకలను తొలగించి రహదారిని శుభ్రం చేశారు పర్యావరణ కాలుష్య నియంత్రణ కొరకై కదిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్మిత ఆధ్వర్యంలో పిచ్చి మొలకల ఏరివేత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణం లోని నిషేధిత ప్రాంతాలలో కానీ, ఆవరణంలోని కాలుష్య నియంత్రణ కొరకై ఎన్ ఎస్ ఎస్ వారు పిచ్చి మొలకలు ఏరువేత కార్యక్రమాన్ని నిర్వహించారు, అంతేకాకుండా రహదారుల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ స్మిత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఎన్ఎస్ఎస్ ఏర్పాటు లో భాగంగా కదిరి డిగ్రీ కళాశాల లో శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు రాబోవు కాలంలో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రామ్ ఇంచార్జ్ డాక్టర్ ఎం కృష్ణ నాయక్, ఎస్ , యాసి న్ పీర్, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు ఇర్షాద్ హుస్సేన్, అధ్యాపకురాలు భవిత కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్, అష్ఫా ఖుల్లా ఖాన్ జయంతి వేడుకలు




**గుత్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 22:** గుత్తి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో పెన్షనర్ల అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ,జెన్నే కుల్లాయి బాబు కోశాధికారి ఆధ్వర్యంలో విప్లవ గిరిజన నాయకుడు శ్రీ.కొమరం భీమ్ 124వ జయంతి, భారతీయ కవి స్వాతంత్ర్య సమర యోధుడు అష్ఫా ఖుల్లా ఖాన్ 125వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కొమరం భీమ్, అష్ఫాల్లా ఖాన్ చిత్ర పటాలకు జెన్నే కుల్లాయి బాబు కోశాధికారి విజయలక్ష్మి పూల మాల వేసి నివాళులర్పిం చారు.వక్తలు మాట్లాడుతూ కొమరం భీమ్ తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజ వాసానికి వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు. పదిహేనేళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం కుటుంబం కరిమేర ప్రాంతంలోని సర్దాపూర్‌కు వలసవెళ్ళింది.కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడు. భారత కవి అష్ఫా ఖుల్లా ఖాన్ చాలా త్వరగా బానిస సంకెళ్ళు తెగిపోతాయి. దేశంలోని ఏడు కోట్ల ముస్లింలలో దేశ స్వాతంత్ర్యము కోసం ఉరికంబాన్ని ఎక్కబోతున్న మొట్ట మొదటి అదృష్టవంతుడుగా గర్వపడుతున్నాను అంటూ అష్ఫా ఖుల్లా ఖాన్ ఉరితాడును ముద్దాడి మెడలో తానే వేసుకున్నాడు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు,షైక్షావళి,నారాయణరెడ్డి,విజయలక్ష్మీ,గోవిందప్ప, దేవదాస్, లక్ష్మీ నారాయణరెడ్డి, అస్సన్ అహహ్మద్, నారాయణ శెట్టి, చెన్నారెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854